ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



కాకినాడ

జిల్లా వార్తలు

గురువారం 29 మే 2025 | 3

1నుంచి రేషన్ షాపుల్లోనే సరుకుల పంపిణీ

పిఠాపురంలో ప్రారంభించనున్న మంత్రి నాదెండ్ల: జేసీ



పిఠాపురంలో రేషన్ దుకాణాన్ని పరిశీలిస్తున్న జేసీ

పిఠాపురం, మే 28(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని చౌకధరల దుకాణాల ద్వారా జూన్ 1నుంచి రేషన్ సరుకుల పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేశామని జేసీ రాహుల్‌మీనా తెలిపారు. పిఠాపురం పెద్దబజారులోగల రేషన్‌షాపు-14ను ఆయన బుధవారం పరిశీలించారు. అక్కడ సరుకుల పంపిణీ ఏర్పాట్లపై ఆరా తీశారు. 1న ఇక్కడినుంచే రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సరుకులను కార్డుదారులకు అందించడం ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో జేసీ పరిశీలన జరిపారు. అనంతరం బైపాస్‌రోడ్డులో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు ప్రతిపాదించిన భూములను పరిశీలించారు. ఇది స్మశాన ప్రాంతమని, ఇక్కడ తమ సమాధులు ఉన్నాయని దళితులు అభ్యంతరం తెలిపారు. పాడా పీడీ ఎ.చైత్రవర్షిణి, కాకినాడ ఆర్డీవో మల్లిబాబు, పిఠాపురం తహసీల్దారు వీవీ గోపాలకృష్ణ ఉన్నారు.

రెండోరోజూ.. మహానాడులో..

రెండోరోజూ కడపలో మహానాడు దిగ్విజయంగా జరిగింది. మన జిల్లాకు చెందిన పలువురు సీనియర్ నేతలు వేదికపై ఆశీనులు కాగా కొందరు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌లను కలిశారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే చినరాజప్ప



సీఎం చంద్రబాబుతో మాట్లాడుతున్న టీడీపీ సీనియర్ నేత యనమల, పిఠాపురం ఇన్‌చార్జి వర్మ





రంపచోడవరం ఎమ్మెల్యే శిరీషాదేవి



లోకేశ్‌తో ఎంపీ సానా



వేదికపై ఎమ్మెల్యే వనమాడి



ఇసుకాసురుడు!

ప్రభుత్వం మారినా..ఫ్యాన్ నేతలదే పెత్తనం

- కాకినాడకు రెండు రీచ్‌లు
- పొడగట్లపల్లి, కాటవరం కేటాయింపు
- అక్కడ వైసీపీ నేత గుత్తాధిపత్యం
- ద్వారంపూడి అనుచరుడి దందా
- తెరముందు వేరే కంపెనీలు
- తెరవెనుక ఇష్టారాజ్యం
- స్టాక్‌యార్డులకు ఇసుక ససేమిరా
- ఇసుక అందక ప్రజల ఇబ్బందులు

(కాకినాడ,ఆంధ్రజ్యోతి)

రాష్ట్రంలో ప్రభుత్వం మారినా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కొన్ని ఇసుక రీచ్‌లపై వైసీపీ నేతల పెత్తనం కొనసాగుతూనే ఉంది. ఏ మాత్రం జంకుబొంకు లేకుండా అధికారుల సాయంతో రీచ్‌లపై పెత్తనం చేస్తూనే ఉన్నారు. ప్రభుత్వం మారినా ఆధిపత్యం చలాయిస్తున్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఇసుక, గ్రావెల్ తవ్వకాల్లో హవా కొనసాగించిన కాకినాడ సిటీ వైసీపీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి అనుచరుడు ఇప్పుడు తనకు ఎదురులేదన్నట్టు వ్యవహరిస్తున్నాడు. కాకినాడ జిల్లాలో స్టాక్‌యార్డులకు ఇసుక సరఫరా చేసేందుకు కేటాయించిన రెండు ర్యాంపుల్లో పాగావేసి అడ్డగోలుగా వ్యవహరిస్తున్నాడు.స్టాకుయార్డు నిర్వాహకులకు ఇసుక ఇవ్వాల్సి ఉండగా నిరాకరిస్తున్నారు. ఆ ఇసుకను విశాఖతో పాటు ఇతర ప్రాంతాలకు అడ్డగోలుగా విక్రయించేసుకుంటున్నారు. ప్రభుత్వం నుంచి అధికారికంగా యార్డులను దక్కించుకున్న నిర్వాహకులు జనానికి ఇసుక సరఫరా చేయలేక తలపట్టుకుంటున్నారు.

ప్రభుత్వం చేసిందిదే..

చంద్రబాబు ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇసుక విధానంలో మార్పు తీసుకువచ్చింది. ఇసుక ఉచితంగా తవ్వుకునేలా ఆదేశాలిచ్చింది. వర్షాకాలంలో ఇసుకకు ఇబ్బందులు లేకుండా నియోజకవర్గాల్లో స్టాకుయార్డులను ఏర్పాటు చేసింది. వర్షాలు రావడానికి ముందే రీచ్‌ల నుంచి ఇసుక తెచ్చి వీటిలో నిల్వ చేసుకునేలా ఆదేశాలు జారీచేసింది.అందులో భాగంగా కాకినాడ జిల్లాలో పెద్దాపురం, జగ్గంపేట, ప్రత్తిపాడు, పిఠాపురంలోని చిత్రాడ,కరపలోని ఉప్పలంకలో స్టాకుయార్డులకు దరఖాస్తులను ఆహ్వానించి కంపెనీలను ఎంపిక చేసింది. వీటిని దక్కించుకున్న స్టాకుయార్డు నిర్వాహకులకు కోనసీమ జిల్లా రావులపాలెం మండలం పొడగట్లపల్లి,తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం కాటవరం ఇసుక ర్యాంపులను ప్రభుత్వం కేటాయించింది.ర్యాంపుల్లో ఇసుక తవ్వి స్టాకుయార్డు నిర్వాహకులకు విక్రయించేందుకు వీలుగా గనుల శాఖ కొన్ని నెలల కిందట కంపెనీలను ఆహ్వానించింది.పొడగట్లపల్లి ర్యాంపు తేజ ఇన్‌ఫ్రాటెక్, కాటవరం ర్యాంపు మిథులా కన్‌స్ట్రక్షన్ దక్కించుకున్నాయి.రెండు కంపెనీలు ఆయా ర్యాంపుల నుంచి కాకినాడ జిల్లా స్టాకుయార్డులకు ఇసుకను తవ్వి విక్రయించాలి. కానీ ఇక్కడే కథ మలుపు తిరిగింది.

దోపిడీ సాగుతుందిలా..

వైసీపీ ఐదేళ్ల పాలనలో ఆ పార్టీ నేతలు ఇసుకను అడ్డగోలుగా దోచేసి వందల కోట్లకు పడగలెత్తారు. జనానికి ఇసుక దొరకకుండా చేసి అధిక ధరకు విక్రయించేసుకున్నారు.ఇప్పుడూ అదే చేస్తున్నారు. రెండు ర్యాంపులను దక్కించుకున్న కంపెనీలతో తెర వెనుక ద్వారంపూడి అనుచరుడైన ఓ హోటల్‌ను ఇంటిపేరుగా మార్చుకుని హవా చెలాయిస్తున్న నేత ఒప్పందం కుదుర్చుకున్నాడు. రెండు ర్యాంపుల్లో పాగావేసి ఇప్పుడు అడ్డగోలుగా ఇసుక తవ్వేస్తున్నారు. ర్యాంపుల్లో ఇసుక కాకినాడ జిల్లా స్టాకుయార్డులకే ఇవ్వాల్సి ఉండగా బిల్లులు లేకుండా బయటకు అధిక ధరకు విక్ర యించేసుకుంటున్నారు. తీరా తమ స్టాకు యార్డుకు ర్యాంపు నుంచి ఇసుక ఇవ్వాలని వెళుతున్న నిర్వాహకులను బెదిరిస్తున్నాడు. ఇసుక కోసం వెళ్లిన లారీలను సైతం వెనక్కు తిప్పి పంపిచేస్తున్నారు.

అయినా రీచ్‌లు అధికారికంగా దక్కించుకున్న కంపెనీలు విషయం తెలిసి సదరు నేతకు సహకరిస్తున్నాయి. ద్వారంపూడి అనుచరుడు కాకినాడసిటీలో భూదాన్ భూమిలో కేటాయించిన స్టాకుయార్డును గుప్పిట్లో ఉంచుకుని తన ఆధీనంలో ఉన్న రెండు ర్యాంపుల నుంచి భారీగా ఇసుక తరలించేస్తున్నారు. ఇతర స్టాకుయార్డులకు మాత్రం ఇసుక ఇవ్వకుండా గుత్తాధిపత్యం చెలాయిస్తున్నాడు. తాజాగా కాకినాడ సిటీ యార్డును భూదాన్ భూమి నుంచి తరలించాలని హైకోర్టు ఆదేశించడంతో ఇప్పుడు ఆ యార్డును గనులశాఖ రద్దు చేసింది.మరో పక్క వైసీపీ ఐదేళ్ల పాలనలో సదరు నేత అనుచరుడు కాకినాడ జిల్లాలో చెలరేగిపోయాడు. కనిపించిన చెరువులు,కొండల్లో గ్రావెల్ తరలించి కోట్లలో సంపాదించాడు. ఇప్పుడు ప్రభుత్వం మారిన తర్వాత కూడా ఇసుక ర్యాంపులను గుప్పిట పెట్టుకుని సదరు నేత అనుచరుడు అడ్డగోలుగా ఆధిపత్యం చెలాయిస్తున్నా అధికారులు కిమ్మనడం లేదు.



పట్టుకుంటే.. పది వేలు!

మందెక్కడ తాగాలి మహాప్రభో

కడుపు నిండా తిండి పెట్టండి.. కంటిపై కునుకు వేస్తే చితక్కొట్టండి.. ఈ డైలాగు ఏదో ఫేమస్ సినిమాలో విన్నట్టుంది కదూ!.అవును.. విలన్‌ని ఉద్దేశించి పోలీస్ అధికారి ఇచ్చే ఆదేశమది. ఇప్పుడు మందుబాబుల పరిస్థితి కూడా కాస్త అటూ ఇటుగా అలాగే ఉంది. పిచ్చి బ్రాండ్లు.. నాసిరకం మందు.. అధిక ధరలతో ఐదేళ్లు విసిగిపోయారు. ప్రస్తుత ప్రభుత్వంలో నాణ్యమైన మద్యం అందుబాటులోకి వచ్చినా స్వేచ్ఛగా తాగడానికి వీల్లేక సతమతమైపోతున్నారు.

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

- చుక్క పడాలంటే సాహసమే
- పర్మిట్ రూంలు లేక ఇబ్బంది
- బయట తాగితే నేరం..ఫైన్
- ఉమ్మడి జిల్లాలో 455 షాపులు
- మందుబాబులు సతమతం
- పోలీసుల నిఘాతో గగ్గోలు

కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నాణ్యమైన మద్యం అందు బాటులోకి వచ్చింది. సుమారు 200 బ్రాండ్లు కళ్లెదుట కనబడుతున్నాయి. కానీ చుక్క గొంతులో పోసుకోవడానికి సాహసం చేయాల్సి వస్తోంది. దీనికి కారణం చుక్క మింగడానికి చోటు లేకపోవడమే. ఇంట్లో అనుమతి ఉండదు.. బయట నాలుక తడుపుకుందామంటే నేరం.. బార్‌లకు వెళదామంటే అదనపు ధరలు.. ఎక్కడో చోట ఏదోలా తాగేసి ఇంటికి పోదామంటే నోట్లో గొట్టం పెట్టి ఊద మనే పోలీసులు.. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం నాణ్యమైన సరుకు..సరసరమైన ధరలు తెచ్చిందని సంతోషించాలా?.. తాగ డానికి జాగా లేదని నొచ్చుకోవాలా అని సగటు మద్యం వినియోగదారుడు ప్రశ్నిస్తున్నాడు. విసిగిపోయి పాలకులపై చిందులేస్తున్నాడు.

ఎక్కడ తాగేది?

వైసీపీ ప్రభుత్వంలో సామాన్యులు క్వార్టరు తాగాలంటే రూ.500 ఆవిరైపోయేది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కొత్త మద్యం పాలసీని తీసుకొచ్చిన దరిమిలా మందుబాబులకు మళ్లీ మంచిరోజులు వచ్చాయి. అయితే పర్మిట్ రూంలు లేక తాగడానికి ఇబ్బందులు పడుతున్నారు. మద్యం దుకాణాల వద్ద అనధికారికంగా సిట్టింగ్‌లు ఉన్నా బెరుగ్గానే తాగాల్సిన పరిస్థితి ఉంది. బార్‌లకు రెండేళ్ల లైసె న్సును గత వైసీపీ ప్రభుత్వం మంజూరు చే సింది. ఈ ఏడాది సెప్టెంబరు వరకూ బార్‌లకు అనుమతి ఉండడంతో కూటమి కొత్త మద్యం పాలసీ తీసుకొచ్చే సమయంలో బార్‌లతో ఒక ఒప్పందం జరిగింది. బార్‌ల లైసెన్సు గడువు ముగిసే వరకూ పర్మిట్ రూంలకు అనుమతులివ్వబోమని.తీరా ప్రైవేటు మద్యం షాపులు అందుబాటులోకి వచ్చిన తర్వాత తాగడానికి వీల్లేక నాణ్యమైన మందు దొరుకుతున్నా ప్రభుత్వ ఉద్దేశం పూర్తిగా నెరవేరడం లేదు. కొందరు మద్యం తాగుతారని వాళ్ల ఇళ్లల్లో తెలియకుండా జాగ్రత్త పడతారు. మరి కొం దరికి ఇంట్లో తాగే పరిస్థితులు ఉండవు.చాటుమాటు ప్రదేశంలో మద్యం తాగాలన్నా డేగ కళ్లతో తిరుగుతున్న పోలీసులకు చిక్కామా అంతే. తొలుత కేసు..తర్వాత కోర్టు.. ఆపై రూ.10 వేల ఫైన్. క్వార్టరు మందు రూ.200కే అందుబాటులో ఉన్నా..దానిని ఇంటి బయట గొంతు దాటించాలంటే మాత్రం మరో రూ.15 వేల ఖర్చుకు సిద్ధపడాల్సిందే.ఇప్పుడు ఎక్సైజ్ శాఖ దుకాణాల వద్ద తాగితే ఊరుకోబో మం టూ పెట్రోలింగ్ మొదలుపెట్టింది.ఈ పరిస్థితుల్లో చాలా మంది స్నేహితుల రూంలు,జన సంచారం లేని ప్రాంతాల్లో భయంభయంగానే పని కానిస్తున్నారు.

31% దాటితే రూ.10వేలు

పోలీసులు బ్రీత్ ఎనలైజర్‌తో చెక్ చేస్తుంటారు.రక్తంలోని మద్యం శాతాన్ని అది కొలుస్తుంది.బ్రీత్ ఎనలైజర్‌కి ఉంచే గొట్టంలో ఎవరు ఊదినా బీప్ శబ్దం వస్తుంది. కానీ 31% ఆపై రీడింగ్ చూపిస్తే మాత్రం సదరు వ్యక్తి ఫొటోతో సహా ఆన్‌లైన్‌లో నమోదైపోవడంతో పాటు కేసు నమోదవుతుంది. పోలీసులు చెప్పిన సమయానికి కోర్టుకు వెళితే రూ.10 వేలు ఫైన్. ఆపై బయట 'ఇతర' ఖర్చులూ ఉంటాయి. కల్లు తాగినా, ఓ లైటు బీరు కొట్టినా రీడింగ్ 31 దాటిపోతోందని కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కేసులు 4926

తూర్పుగోదావరిలో 138, డా.బీ ఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో 146, కాకినాడ జిల్లాలో 171 మొత్తం మన్యం మినహా ఉమ్మడి తూర్పులో 455 ప్రైవేటు మద్యం దుకాణాలు ఓ 50 బార్లు ఉన్నాయి. డ్రంకెన్ డ్రైవ్ కేసులు ఈ ఏడాది ఇప్పటివరకూ తూర్పుగోదావరిలో 496 కేసులు నమోదు చేయగా 245 మందికి రూ.10 వేల చొప్పున జరిమానా వేయగా 16 మందికి జైలు శిక్ష పడింది. 217 కేసులు విచారణ జరగాల్సి ఉంది. కోనసీమలో 1230, కాకినాడ జిల్లాలో 3200 కేసులు పెట్టగా రూ.20 లక్షల వరకూ మందుబాబులు ఫైన్లు కట్టారు.



ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న జాయింట్ కలెక్టర్ రాహుల్‌మీనా

ఎన్టీఆర్ జీవితం స్ఫూర్తిదాయకం: జేసీ



ఎన్టీఆర్ వేషధారణలో డీఎస్పీ రావు

కలెక్టరేట్‌లో ఎన్టీఆర్ జయంతి వేడుకలు

కలెక్టరేట్(కాకినాడ), మే 28 (ఆంధ్రజ్యోతి): సినీ కళా పోషకుడిగా, ఉమ్మడి రాష్ట్ర సీఎంగా ఎన్‌టీఆర్ జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకమని జేసీ రాహుల్‌మీనా అన్నారు. బుధవారం ఎన్టీఆర్ జయంతి వేడుకలను కాకినాడ కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనతి కాలంలోనే చలనచిత్ర రంగంలో తన నటన నైపుణ్యంతో విశ్వవిఖ్యాత, నటసార్వభౌమునిగా ఎన్టీఆర్ పేరు సంపాదించారన్నారు. 1982లో రాజకీయ రంగప్రవేశం చేసి ఏడాది తిరగకుండానే ఉమ్మడి రాష్ట్ర సీఎంగా గెలిచి చరిత్ర సృష్టించారన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి వెంకట్రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు ఎన్‌టీఆర్ జయంతిని జిల్లాలో ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. పేదలకు మంచి చేయాలనే లక్ష్యంతో కిలో రెండు రూపాయలకే బియ్యం సహా మరెన్నో సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి పేదల హృదయాల్లో ఎన్టీఆర్ స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బాలభవన్ విద్యార్థులు ఆలపించిన మా తెలుగు తల్లికి మల్లెపూదండ పాటతో కార్యక్రమం ప్రారంభించారు. హౌసింగ్ పీడీ సత్యనారాయణ, టీడీపీ ప్రతినిధి గదుల సాయిబాబు పాల్గొన్నారు.

ఎస్పీ ఆఫీసులో..

కాకినాడక్రైం, మే29(ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ జయంతి వేడుకలను జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎస్పీ బిందుమాధవ్ ఎన్‌టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. ఎన్‌టీఆర్ తెలుగు ప్రజలకు, ఉమ్మడి రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడారు. జిల్లా పోలీస్ కార్యాలయ పరిపాలనాధికారి మూర్తి,ఏఆర్ డీఎస్పీ శ్రీహరిరావు, ఎస్‌బీ డీఎస్పీ సీహెచ్ శ్రీరామ కోటేశ్వరరావు పాల్గొన్నారు.



ఎన్‌టీఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎస్పీ

మృతుల కుటుంబాలకు ఎంపీ, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పరామర్శ

కలెక్టరేట్ (కాకినాడ), మే 28(ఆంధ్రజ్యోతి): గోదావరిలో ఈతకు వెళ్లి మృతి చెందిన యువకుల కుటుంబాలను ఎంపీ, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే బుధవారం పరామర్శించారు. కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం కమినిలంక వద్ద గోదావరిలో ఈతకు వెళ్లి మృతిచెందిన వారిలో కరప మండలం గురజనాపల్లి గ్రామానికిచెందిన తాతపూడి నితీష్, కాకినాడ జగన్నాథపురం గోలిపేటకు చెందిన క్రాంతి, అభిషేక్, కాకినాడ రూరల్ తూరంగికి చెందిన సాయిమహేష్ కుటుంబాలను రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్ కలిసి పరామర్శించారు. డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సూచన మేరకు బాధిత కుటుంబాలకు రూ.50 వేల చొప్పున ఆర్థికసహాయం అందజేశారు.



కాకినాడ జగన్నాథపురంలో క్రాంతి, అభిషేక్‌ల కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎంపీ ఉదయ్‌శ్రీనివాస్, ఎమ్మెల్యే నానాజీ

మామిడి 'ఫ్రుండు'..

- మార్కెట్లోకి కల్తీ పండ్ల హల్‌చల్
- రసాయనాల వినియోగంతో కలరింగ్
- కాల్షియం కార్బైడ్‌తో మాగబెడుతున్న వ్యాపారులు
- సీజనల్ మోసాలకు తెరతీసిన వైనం



(కాకినాడ-ఆంధ్రజ్యోతి)

కాల్షియం కార్బైడ్ వంటి హానికర రసాయనాలతో మాగబెట్టిన మామిడి పండ్లను కొందరు వ్యాపారులు ప్రస్తుతం మార్కెట్లో విక్రయిస్తున్నారు. ఈ పండ్లు తింటే ఆరోగ్యానికి హానికరమని తెలిసినా వాటినే అమ్ముతూ మోసాలకు పాల్పడుతున్నారు. వాస్తవానికి పక్వానికి వచ్చిన కాయలను చెట్టునుంచి కోసి వరిగడ్డి వేసి మాగబెట్టాలి. ఎటువంటి రసాయనాలు వాడకూడదు. కాయలను అలా పండించాలంటే చాలా సమయం పడుతుంది. దీంతో చాలామంది హానికర రసాయనాలు ఆర్సినిక్, ఫాస్పరస్‌లను వాడుతున్నారు. వీటి వాడకంవల్ల చర్మవ్యాధులు, గొంతు సమస్యలు తలెత్తుతాయి. కార్బైడ్ ఉపయోగించి పండించిన వాటిపై నల్లని మచ్చలు కనిపిస్తాయి.ఇలాంటి పండ్లను ఎట్టి పరిస్థితుల్లోనూ కొనుగోలు చేయకూడదు. ఇలాంటి వాటిని విక్రయిస్తే క్రిమినల్ కేసులు కూడా నమోదవుతాయి.

తోటల నుంచి మార్కెట్‌కు రాగానే..

మనం మార్కెట్‌కు వెళ్లగానే నోరూరించే పండ్లు కనిపిస్తాయి. తాజాగా ఉన్న ఆ పండ్లను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతాం. అవి సహజసిద్ధంగా పండించినవా? లేదా? రసాయనాలు ఉపయోగించి పక్వానికి వచ్చినవా? అనేది మనకు తెలియదు. రంగు ఎలా ఉంది? ధర ఎంత అనేది మాత్రమే చూస్తాం.. ఇదే వ్యాపారులకు కాసుల పంట పండిస్తోంది. తోటల నుంచి తెచ్చిన సరకు మార్కెట్లోకి దిగుమతి కాగానే కల్తీ బ్యాచ్ రంగంలోకి దిగి రసాయనాలతో కలరింగ్ ఇచ్చేస్తున్నారు. అత్యంత ప్రమాదకరమైన కార్బైడ్ రసాన్ని ఒక గదిలో ఉంచి వాటి ద్వారా వచ్చే వేడితో పండ్లను ఉంచి రంగు వచ్చేలా చేస్తున్నారు. ఈ పండ్లు సహజసిద్ధంగా పండే వాటి కన్నా అందంగా కనిపిస్తాయి.

తినకూడదు..

కాల్షియం కార్బైడ్ వంటి హానికర రసాయనాలతో మాగబెట్టిన పండ్లను తింటే ప్రజల ఆరోగ్యానికి పెనుముప్పు తప్పదని జిల్లా ఫుడ్ కంట్రోల్ అధికారులు హెచ్చరిస్తున్నారు. మామిడి కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తున్నారు. కృత్రిమంగా మాగబెట్టేందుకు అనుమతి ఉన్న ఈథెఫాన్ పొడిని వినియోగించే విధానంతోపాటు ఇథిలీన్ ఛాంబర్లపై అవగాహన కల్పించాల్సి ఉంది.

జిల్లాకు నూరుశాతం స్టూడెంట్ కిట్స్

సమగ్రశిక్ష ఏపీసీ వేణుగోపాలరావు

కరప, మే 28(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని 21 మండలాల్లో 1,280 ప్రభుత్వ పాఠశాలలుండగా నూరుశాతం స్టూడెంట్ కిట్స్ వచ్చాయని సమగ్రశిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ పి.వేణుగోపాలరావు తెలిపారు. కరపలో బుధవారం ఆయన పర్యటించి మండల స్టాక్ పాయింట్, రిజిస్టర్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో 1వతరగతి నుంచి 10వ తరగతి వరకు 1,28,998మంది విద్యార్థులు నమోదుకాగా వారందరికీ పాఠశాలలు తెరిచిన రోజునే ఉచిత పాఠ్యపుస్తకాలు, వర్క్‌బుక్‌లు, నోట్‌బుక్స్ ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీలు, బ్యాగ్‌లు, మూడు జతల యూనిఫారమ్‌లు, షూ, రెండు జతల సాక్స్‌లు, బెల్ట్‌లతో కూడిన స్టూడెంట్ కిట్‌లను అందిస్తామన్నారు. బ్యాగ్‌లు, షూలు, యూనిఫారమ్‌లు తప్ప మిగిలిన మెటీరియల్‌ను పూర్తిస్థాయిలో ఆయా పాఠశాలలకు పంపించామన్నారు. విద్యార్థులకు పుస్తకాల బరువు తగ్గించడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుందని, దీనిలోభాగంగా ఏడాదికి రెండు సెమిస్టర్లగా పుస్తకాల సంఖ్యను తగ్గిస్తూ ఆకర్షణీయంగా రూపొందించారన్నారు. కార్యక్రమంలో సమగ్రశిక్ష సీఎంవో చామంతి నాగేశ్వరరావు, ఎంఈవో పత్తి సత్యనారాయణ పాల్గొన్నారు.

వంటింట్లోకి దూరి.. బంగారం కాజేసి..

ఇంట్లో అందరూ నిద్రిస్తుండగా చోరీ

కాకినాడ రూరల్ తిమ్మాపురంలో ఘటన 5

'లోవ' హుండీల లెక్కింపులో అటెండర్ చేతివాటం 5


వాయిస్ ఆఫ్ నారా లోకేశ్ పుస్తకావిష్కరణ


వాయిస్ ఆఫ్ నారా లోకేశ్ బుక్ చూస్తున్న అచ్చెన్నాయుడు


వేదికపై ఎమ్మెల్యే ఆర్.మాధవి, పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి


రక్తదానం చేసిన వారికి షీల్డు అందిస్తున్న దృశ్యం


మహానాడులో ప్రత్యేక ఆకర్షణ ఎన్టీఆర్ వేషధారి..





పసుపు జాతర

రాయలసీమ నడిబొడ్డున ఉన్న కడపగడపలో టీడీపీ నిర్వహిస్తున్న మహానాడు జనజాతరను తలపిస్తోంది. రెండోరోజు బుధవారం సైతం వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానులతో సందడి నెలకొంది. వందల కిలోమీటర్ల నుంచి యువకులు సైకిళ్లపై వచ్చి టీడీపీపై తమ అభిమానం చాటుకున్నారు. యువతులు, మహిళలు పసుపుచీరలు, పచ్చ తలపాగాలతో సందడి చేశారు. దాదాపు లక్షమందికి భోజన ఏర్పాట్లు చేశారు. 'ఆహా ఏమి రుచి.. తినరా మైమరచి' అంటూ అందరూ భోజనాలను ఆస్వాదించారు. టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ జయంతి సందర్భంగా పలువురు రక్తదానం చేశారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ 'యువగళం'పాదయాత్ర అనుభవాలతో తీసుకొచ్చిన 'వాయిస్ ఆఫ్ నారా లోకేశ్' పుస్తకాన్ని నారా చంద్రబాబు ఆవిష్కరించడంతో కార్యకర్తలు కేరింతలు కొట్టారు. కడప నగరం వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు, వాహనాలతో కిటకిటలాడింది. మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.




మంత్రి సవిత ఆధ్వర్యంలో అనంతపురం నుంచి సైకిళ్లపై వచ్చిన కార్యకర్తలు


నోరూరించే వంటలు రెడీ...


మహానాడు ప్రాంగణం వద్ద వాహనాల రద్దీ


అనంతపురం నుంచి సైకిల్ ర్యాలీగా వచ్చిన వారితో మహిళలు


మేము విజిలేస్తే...


కార్యకర్తల ఉత్సాహం..


రక్తదానం చేస్తున్న కార్యకర్తలు


పోలీసు తనిఖీలు

కాకినాడలో క్రికెట్ పండుగ

కాకినాడ జిల్లా క్రీడా మైదానంలో 1, 2, 3 తేదీల్లో ఐపీఎల్ ఫ్యాన్ పార్క్ ఈవెంట్... ప్రవేశం ఉచితం: ఎంపీ సతీష్‌బాబు

కార్పొరేషన్ (కాకినాడ), మే 28 (ఆంధ్రజ్యోతి): జూన్ 1, 2, 3 తేదీల్లో గుంటూరులో నిర్వహించాల్సి వున్న రెండు ఐపీఎల్ ఫ్యాన్ పార్క్ ఈవెంట్లు కాకినాడ జిల్లా క్రీడా మైదానానికి మారాయి. రాజ్యసభ సభ్యుడు, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి సానా సతీష్‌బాబుకు తన ప్రాంతం పైనున్న ప్రేమ, ఆకుంఠిత దీక్ష ఫలితంగా ఇది సాధ్యమైంది. భారీ ఎల్ఈడీ స్క్రీన్‌లపై ఐపీఎల్ మ్యాచ్‌ల ప్రత్యక్ష ప్రదర్శన, సంగీతం, డీజేలు, స్థానిక కళాకారుల ప్రదర్శనలు ఉంటాయి. కాకినాడ స్పెషల్స్‌తో ఫుడ్ కోర్టులు ఏర్పాటుచేస్తారు. కుటుంబానికి అనుకూలమైన కార్యక్రమాలు, పిల్లల కోసం ఆటల పోటీలు. ఉచిత ప్రవేశం, లక్కీడ్రా, ఐపీఎల్ మెర్చండైజ్ బహుమతులు. ఈ క్రికెట్ ఉత్సవాన్ని కాకినాడకు తీసుకురావడం గర్వకారణం మాత్రమే కాదు, భావోద్వేగకరమైన విషయం కూడా. ప్రతి కుటుంబం, యువత, ప్రతి క్రికెట్ అభిమాని ఈ ఉత్సవంలో పాల్గొని కాకినాడ పేరు మార్మోగేలా చేయాలని ఎంపీ సతీష్‌బాబు కోరారు.



కాకినాడలో ఏర్పాటు చేయనున్న భారీ ఎల్ఈడీ స్క్రీన్


ఒప్పంద అధ్యాపకులతో మాట్లాడుతున్న సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అర్జునుడు

కాకినాడ జేఎన్టీయూలో
మూడో రోజుకు ఒప్పంద అధ్యాపకుల నిరసన

జేఎన్టీయూకే, మే 28 (ఆంధ్రజ్యోతి): తమను గతంలో మాదిరిగానే కొనసాగించాలని కోరుతూ కాకినాడ జేఎన్టీయూలో యూసీఈకే, వర్శిటీ ఒప్పంద అధ్యాపకులు చేపట్టిన నిరసన బుధవారం మూడో రోజుకు చేరుకుంది. ఈ సమస్యపై కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ)ని ఒప్పంద అధ్యాపకులు కలిసి వివరించారు. ఒప్పంద అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె. అర్జునుడు నిరసనకు మద్దతు తెలిపారు. ఉప కులపతి ప్రొఫెసర్ సీఎస్ఆర్కే ప్రసాద్‌ని కలిసి సమస్యపై చర్చించారు. సాయంత్రం ఆరు గంటల వరకు వేచి చూసినా పరిష్కారం లభించ లేదు. గురువారం కూడా నిరసన కొనసాగిస్తామని ఒప్పంద అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు సీహెచ్ సుధీర్‌కుమార్ చెప్పారు.

ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ తగదు


పి-4 విధానాన్ని ఉపసంహరించుకోవాలి: ప్రజారోగ్య వేదిక సమావేశంలో వక్తల డిమాండ్

కాకినాడ సిటీ, మే 28 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ తగదని, పి-4 విధానాన్ని ఉపసంహరించుకోవాలని ప్రజారోగ్య వేదిక రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు డిమాండ్ చేశారు. కాకినాడ యూటీఎఫ్ హోంలో 'ప్రభుత్వ వైద్య కళాశాలలు-ప్రైవేటీ కరణ' అంశంపై బుధవారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ప్రజారోగ్య వేదిక నగర కన్వీనర్ పి.శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేశ్వరరావు ముఖ్య వక్తగా ప్రసంగించారు. పి-4 విధానంలో ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేయడానికి ప్రయత్నించడం సరికాదన్నారు. వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేస్తే వైద్యంలో నాణ్యత ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. సమావేశంలో డాక్టర్ గోపీనాథ్, ఉద్యోగ ఉపాధ్యాయ, కార్మిక ప్రజా సంఘాల నాయకులు జి.ప్రభాకరవర్మ, కె.సత్తిరాజు, ఎంఎ స్వామి, చంద్రమళ్ల పద్మ, జి.స్వామినాయుడు, జీఎస్ వర్మ, మలక వెంకటరమణ, ధుంపల ప్రసాద్, పలివెల వీరబాబు, మేడిశెట్టి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

33	19	20	30
22	28	27	25
26	24	23	29
21	31	32	18

ఎటు కూడినా 102

ఎన్టీఆర్ 102వ జయంతి సందర్భంగా మ్యాజిక్ స్క్వేర్ రూపొందించిన గణితావధాని సాయిరామకృష్ణ



కరప, మే 28 (ఆంధ్రజ్యోతి): మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు 102వ జయంతి సందర్భంగా గణితావధాని, జాతీయ ఉత్త మ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తోటకూర సాయిరామకృష్ణ మ్యాజిక్ స్క్వేర్ రూపొందించారు. వాడిన సంఖ్యను తిరిగి వాడకుండా రూపొందించిన ఈ చదరంలో నిలువు, అడ్డు, క్రాస్.... ఇలా ఎలా కూడినా నాలుగు సంఖ్యల మొత్తం 102 వస్తుంది. ఎరుపు, పచ్చ, పసుపు గడుల్లోని నాలుగు సంఖ్యలను కలిపినా 102 వస్తుంది. యంగ్ మైండ్స్ స్వచ్ఛంద సంస్థ క్రియేటివ్ కో-ఆర్డినేటర్‌గా వ్యవహరిస్తున్న సాయిరామకృష్ణను వ్యవస్థాపక అధ్యక్షుడు వాకాడ వెంకటరమణ (చిన్న మాస్టారు), సభ్యులు దొడ్డిపట్ల అప్పలరాజు, చింతా నారాయణరావు, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు చింతాడ ప్రదీప్‌కుమార్ అభినందించారు.

ఉద్యోగ కల్పనే టాటా ఇన్నోవేషన్ హబ్ లక్ష్యం


టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేసే భవనాన్ని పరిశీలిస్తున్న కమిషనర్

- ఏర్పాట్ల పరిశీలనలో రాజమహేంద్రవరం మునిసిపల్ కమిషనర్ కేతన్ గార్గ్

రాజమహేంద్రవరం సిటీ, మే 28(ఆంధ్రజ్యోతి): యువతకు ఉద్యోగ కల్పనే లక్ష్యంగా రాజమహేంద్రవరంలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ కేతన్ గార్గ్ అన్నారు. బుధవారం రాజమహేంద్రవరం సమీపంలోని బొమ్మూరులోని ఆర్టీఐ హెచ్ భవనంలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు పనులను కమిషనర్ కేతన్ గార్గ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మొత్తం 4,500 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆర్టీఐహెచ్ భవనాన్ని ఏర్పాటు చేసుకుంటున్నట్టు తెలిపారు. జూన్ 12న ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు సంబంధించి ఇప్పటికే బోర్డుకమిటీ ఏర్పాటు కాగా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆర్ఎంసీ కమిషన్ సభ్యులుగా ఉన్నారన్నారు. అలాగే బోర్డు కమిటీ గవర్నింగ్ వ్యవస్థకు గ్రీన్‌కో ఎనర్జీ, ఓఎన్‌జీసీ, గెయిల్, అవంతి తదితరులు ప్రమోటర్లుగా ఉంటారన్నారు. స్కిల్స్ డెవలప్మెంట్, ఇన్నోవేషన్, స్టార్టప్స్ ఫెసిలిటేషన్ కేంద్రంగా ఈ హబ్ ఏర్పాటు కానుందని కమిషనర్ పేర్కొన్నారు. యువతకు ఆసక్తి గల రంగాల్లో దిశానిర్దేశం చేయడం, వారికి తగిన నాలెడ్జి అందించడం కార్యక్రమ ముఖ్య ఉద్దేశమన్నారు. జిల్లాలో రాజమహేంద్రవరంలో పారిశ్రామిక రంగ అభివృద్ధికి ఈ ఇన్నోవేషన్ హబ్ దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ వెంట ఈఈ మదర్సా అలీ, ఇతర అధికారులు ఉన్నారు.

థియేటర్లు బంద్ చేయాలనే ఆలోచన లేదు


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బాబు

- పర్సంటేజీ ఇస్తేనే సినిమా రన్ చేయగలమని మాత్రమే చెప్పాం
- సినీ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ తూర్పు అధ్యక్షుడు బాబు

రాజమహేంద్రవరం అర్బన్, మే 28 (ఆంధ్రజ్యోతి): థియేటర్లను బంద్ చేయాలనే ఆలోచన లేదని, పర్సంటేజీ ఇవ్వకపోతే జూన్ 1 నుంచి సినిమా రన్ చేయలేమని మాత్రమే చెప్పామని సినీ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కోళ్ల అచ్యుతరామారావు (బాబు) అన్నారు. బుధవారం రాజమహేంద్రవరంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్‌హాలులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో సినిమా థియేటర్లు నడపడం చాలా ఇబ్బందికరంగా మారిందన్నారు. పెద్ద సినిమాలు లేకపోవడం వల్ల ఆదాయం రావడంలేదని, ఆదాయం లేని పరిస్థితుల్లో జూన్ 1 నుంచి థియేటర్లు మూసివేయాలని ఏప్రిల్ 19న జరిగిన సమావేశంలో నిర్ణయించుకున్నామని, ఎవరైనా సినిమా వేసుకుంటే వేసుకోమని కూడా చెప్పామన్నారు. దీనిపై ఏపీ ఫిలిం ఛాంబర్‌కు సమాచారం పంపించామని తెలిపారు. 'డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ హరిహర వీరమల్లు సినిమా విడుదలైతే ప్రేక్షకులు వస్తారు. మాకూ పదిరూపాయల వస్తాయి. ఆనందమే అన్నారు. అన్ని థియేటర్లలోనూ పవన్ సినిమా వేస్తాం. ఆ నలుగురితో మాకు సంబంధంలేదు' అని అన్నారు. పెద్ద హీరోలు ఇండస్ట్రీని బతికించాలని, ఏడాదికి కనీసం రెండు సినిమాలు అయినా చేయాలని కోరుకుంటున్నామని అన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 180 వరకూ థియేటర్లు ఉంటే వీటిలో 70 వరకూ మాత్రమే నడుస్తున్నాయని, ఇవి కూడా ఆర్థిక ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నాయన్నారు. ఈ వ్యవహారంతో జనసేన సిటీ ఇన్‌ఛార్జి అనుశ్రీ సత్యనారాయణకు ఎలాంటి సంబంధంలేదని, ఇందులో ఆయన హస్తం లేదని స్పష్టం చేశారు. అధికారులకు థియేటర్లను తనిఖీలు చేసే అధికారం ఉంటుందని, లోపాలుంటే కేసులు రాస్తారని అన్నారు. ఛాంబర్ పెద్దలు త్వరలో విశాఖపట్నంలో ఒక జాయింట్ సమావేశం ఏర్పాటు చేస్తున్నారని, ఆ సమావేశంలో తీసుకునే నిర్ణయంపైనే భవిష్యత్ కార్యాచరణ ఉంటుందని బాబు వెల్లడించారు. మీడియా సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు డి.శ్రీనివాస్, ఎం.సదాశివ, జి.రామారావు, జాస్తి బాపయ్య తదితరులు పాల్గొన్నారు.

థియేటర్లలో నిబంధనల ఉల్లంఘనలు: జేసీ

రాజమహేంద్రవరం, మే 28(ఆంధ్రజ్యోతి): సినిమా థియేటర్లలో నిబంధనల ఉల్లంఘనలను గుర్తించామని, ఆయా యాజమాన్యాలకు నోటీసులు జారీ చేస్తామని జాయింట్ కలెక్టర్ చిన్న రాముడు పేర్కొన్నారు. సినిమా థియేటర్ల తనిఖీలు బుధవారం కూడా కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు థియేటర్లలో టికెట్లు, అల్పాహారం, కూల్‌డ్రింక్స్ ధరలు అధికంగా ఉన్నాయని, పారిశుధ్యం బాగోలేదన్నారు. యాజమాన్యాలు ధరల పట్టికలను కచ్చితంగా ప్రదర్శించాలన్నారు. ప్రభుత్వ నిర్దేశాలను అనుసరించి జిల్లాలో సినిమా థియేటర్లలో తనిఖీలు చేస్తున్నామన్నారు. రాజమండ్రి డివిజన్‌లో 25, కొవ్వూరు డివిజన్‌లో 15 థియేటర్లు ఉన్నాయన్నారు. ధరలపై నియంత్రణ ఉండాలన్నారు. ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి మాత్రమే టికెట్ల ధరల పెంపునకు అనుమతులిస్తామన్నారు. గీతా అప్సర, శ్యామల, స్వామి థియేటర్లలో తనిఖీలు చేశామన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణ నాయక్, అగ్నిమాపక అధికారి శ్రీనివాస్, ఫుడ్ ఇన్స్‌పెక్టర్ రుక్కయ్య, అర్బన్ తహశీల్దారు పాపారావు, శానిటరీ ఇన్స్‌పెక్టర్ అన్నవరం తదితరులు పాల్గొన్నారు.

ఒకటి నుంచి జేవీవీ సభ్యత్వ నమోదు

కాకినాడ సిటీ, మే 28 (ఆంధ్రజ్యోతి): ఉభయ గోదావరి, కృష్ణా జిల్లాల వివిధ స్థాయి బాధ్యులకు జన విజ్ఞాన వేదిక కాకినాడ జిల్లా అధ్యక్షుడు కేఎంఎంఆర్ ప్రసాద్ అధ్యక్షతన బుధవారం కాకినాడ యూటీఎఫ్ హోంలో ప్రాంతీయ సదస్సు జరిగింది. ఉదయం సెషన్‌లో మాజీ ఎమ్మెల్సీ వి.బాలసుబ్రహ్మణ్యం 'చరిత్రలో సైన్స్' అంశంపై మాట్లాడుతూ ఏ సందర్భంలో సైన్స్ ఏ విధంగా వ్యవహరించిందో వివరించారు. మధ్యాహ్నం సెషన్‌లో మాజీ ఎమ్మెల్సీ, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గేయానంద్ 'జేవీవీ నిర్మాణం-కొన్ని ప్రాధాన్యతలు' అంశంపై ప్రసంగించారు. జూన్ 1 నుంచి జేవీవీ సభ్యత్వ నమోదు ప్రక్రియ రాష్ట్రవ్యాప్తంగా జరగనుందన్నారు.

గోదారిలో గల్లంతై.. మృతదేహాలుగా తేలి..


కేతా ప్రవీణ్ మృతదేహం


నీతిపూడి పాల్‌కుమార్ మృతదేహం


సూర్యతేజ మృతదేహం

- ముగ్గురు బాలురు మృతదేహాలు లభ్యం
- గంటల వ్యవధిలోనే వెలికితీసిన ఎస్డీఆర్ఎఫ్ బృందాలు
- రాజోలు ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం
- నాగుల్లంక గ్రామంలో విషాదఛాయలు

పి.గన్నవరం/ఆచంట, మే 28 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం మండలం నాగుల్లంక దిగువున ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లా సరిహద్దు ప్రాంతం నాగుల్లంక దిగువున రావిలంకలో గోదావరిలో గల్లంతైన ముగ్గురు బాలురు మృతదేహాలుగా తేలారు. ఎస్డీఆర్ఎఫ్ బృందాలు గాలింపు చర్యలు ముమ్మరంగా చేపట్టడంతో ప్రమాదానికి కొన్ని గంటల వ్యవధిలోనే వారి మృతదేహాలు లభ్యమయ్యాయి. ప్రమాద ఘటనకు సమీపంలో కేతా ప్రవీణ్ (15), సానబోయిన సూర్యతేజ(12) మృతదేహాలు బుధవారం తెల్లవారుజామున లభ్యమయ్యాయి. నీతిపూడి పౌల్‌కుమార్(15) మృతదేహం మాత్రం ప్రమాద స్థలికి సుమారు కిలో మీటరు దూరంలో లభ్యమైంది. మృతదేహాలను రాజోలు ప్రభుత్వాసుత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. స్థానిక ఎస్‌ఐ బి.శివకృష్ణ, తహశీల్దార్ పి.శ్రీపల్లవి సంఘటనా స్థలం వద్ద గాలింపు చర్యలను పరివేక్షణ చేయగా ఆచంట ఎస్‌ఐ కె.వెంకటరమణ మృతులు బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. అలాగే గాలింపు చర్యల్లో ఎస్డీఆర్ఎఫ్ ఏసీ మోహనరావు, ఎస్‌ఐ రఘు, బృంద సభ్యులు పాల్గొన్నారు. బాలుర మృతదేహాలకు పోస్టుమార్టం అనంతరం పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ నాగుల్లంకలోని మృతుల కుటుంబాలు వద్దకు వెళ్లి పరామర్శించారు. బాధిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని మృతదేహాల వద్ద నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజీవేమా మృతదేహాలను పరిశీలించి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మాట్లాడుతూ ఈ ఘటన తనను ఎంతో బాధించిందని, బాలుర కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.


వశిష్టనదిపాయలో గాలింపు చర్యల్లో ఎస్డీఆర్ఎఫ్ బృందం



నాగుల్లంక ఏటిగట్టు వద్ద అంబులెన్స్‌లో మృతదేహాలను చూసి రోదిస్తున్న ప్రవీణ్ తల్లి, బంధువులు

చిన్నోడా లే...

చిన్నా...చిన్నా...చిన్నోడా లే అంటూ మృతదేహాన్ని కదుపుతూ తన కొడుకు కోసం ఓ అమ్మ పడిన రోదన..... ప్రవీణ్ మనల్ని వదిలిపెట్టి వెళ్లి పోతున్నాడే అంటూ పెద్దమ్మ ఆవేదన అక్కడి వారి గుండెలను పిండేసింది. గోదావరిలో గల్లం తైనవారిలో కేతా ప్రవీణ్, సూర్యతేజ మృతదేహాలను అంబులెన్స్‌లో రాజోలు తరలిస్తుండగా మార్గమధ్యంలో నాగుల్లంక ఏటిగట్టుపై మృతు డు తల్లికి, బంధువులు చూపించగా వారు బో రున విలపించారు. కాగా సూర్యతేజ, పౌల్ కుమార్ వరసకు బావమరదులు కాగా ఇద్దరు తల్లులు ఉపాధి కోసం గల్ఫ్‌లోనే ఉన్నారు. విషయం తెలిసిన వెంటనే ఇంటికి రావడానికి టిక్కెట్లు తీసుకున్నారని బంధువులు తెలిపారు.


సూర్యతేజను కడసారి చూసుకుంటున్న తండ్రి ఏడుకొండలు

ఒక్కరేసే సంతానం

ప్రమాద ఘటనలో రెండు కుటుంబాలకు ఒక్కొక్కరే సంతానం. మరొకరికి సోదరి మాత్రం ఉన్నారు. ఇచ్చిన ఒక్క సంతనాన్ని దేవుడు తన వద్దకు తీసుకుపోయాడంటూ ఆ కుటుంబాలు రోదించాయి. ఏడుకొండలు, దుర్గాభవాని దంపతులకు సూర్యతేజ ఒక్కడే సంతానం, వెంకటేశ్వరావు, సరోజని దంపతులకు ప్రవీణ్ ఒక్కడే సంతానం. మూడేళ్ల క్రితం తండ్రిని కోల్పోయిన పౌల్‌కుమార్‌కు సోదరి ఉంది. ఈ ప్రమాద ఘటనతో నాగుల్లంక గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

సలాదివారిపాలెం ఘటనలో...
క్రాంతి కిరణ్ మృతదేహం లభ్యం


క్రాంతి కిరణ్ మృతదేహం


ఫైల్‌ఫొటో

ముమ్మిడివరం, మే 28 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం కమిని పంచాయతీ పరిధి సలాదివారిపాలెంలో గౌతమీ గోదావరి నదీ పాయలో స్నానానికి దిగి గల్లంతైన సబ్బిత క్రాంతి కిరణ్ (19) మృతదేహం బుధవారం వైఎస్సార్ వారధి సమీపంలో లభ్యమైంది. కె.గంగవరం మండలం శేరిలంకలో సోమవారం జరిగిన ఒక శుభ కార్యక్రమానికి విచ్చేసిన పలువురిలో 11 మంది గోదావరి నదీ పాయలో స్నానానికి వెళ్లగా వారిలో ఎనిమిది మంది గల్లంతైన విషయం విదితమే. ఏడు మృతదేహాలను మంగళవారం సాయంత్రానికి రెస్క్యూ ఆపరేషన్ బృందం బయటకు తీయగా బుధవారం ఉదయం క్రాంతి కిరణ్ మృతదేహం వైఎస్సార్ వారధి సమీపంలో లభ్యమైంది. పోలీసు, ఎస్డీఆర్ఎఫ్ బృందం బయటకుతీసి పోస్టుమార్టం నిమిత్తం ముమ్మిడివరం ప్రభుత్వాసుపత్రికి తరలించి అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. దీంతో సెర్చింగ్ ఆపరేషన్‌ను పోలీస్‌లు,అధికారులు ముగించారు.

కాకినాడలో క్రాంతి, అభిషేక్ అంత్యక్రియలు

కాకినాడ, మే 28 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం కమిని పంచాయతీ పరిధి సలాదివారిపాలెంలో గోదావరి నదిలో స్నానానికి వెళ్లి విగతజీవులుగా మారిన కాకినాడ జగన్నాథపురం గోళీలపేటకు చెందిన సబ్బిత క్రాంతి కిరణ్ (19), సబ్బిత పాల్ అభిషేక్ (18) మృతదేహాలను బుధవారం మధ్యాహ్నం కాకినాడకు తీసుకొచ్చారు. బంధువులు, మిత్రులు, సంఘీయులు, స్థానికుల సందర్శనార్థం కొద్దిసేపు ఉంచి అక్కడి నుంచి భారీ ఊరేగింపు మధ్య జగన్నాథపురంలోని ఏపీటీ సమీపంలో ఉన్న క్రైస్తవ స్మశాన వాటికకు తీసుకెళ్లారు. అక్కడ క్రైస్తవ సంప్రదాయ పద్ధతిలో ఖననం చేశారు. అందరితో కలివిడిగా ఉండే క్రాంతి, పాల్ మరణాన్ని స్థానికులతో పాటు బంధువులు, మిత్రులు, సన్నిహితులు జీర్ణించుకోలేకపోయారు. వారి స్నేహితులు, క్లాస్‌మేట్స్ పెద్ద ఎత్తున తరలివచ్చారు. విగతజీవులుగా ఉన్న తమ స్నేహితులను చూసి కన్నీటిపర్యంతమయ్యారు.


క్రాంతి కిరణ్, పాల్ అభిషేక్ మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించిన దృశ్యం

వ్యాపారికి అకౌంటెంట్
నమ్మక ద్రోహం

రూ.12లక్షల విలువైన ఆభరణాలు, నగదుతో ఉడాయింపు

కేసు నమోదు చేసిన పోలీసులు

అమలాపురం టౌన్, మే 28(ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో ప్రముఖ వ్యాపారి వద్ద ఐదేళ్లుగా నమ్మకంగా పనిచేస్తున్న వ్యక్తి రూ.12లక్షలు విలువైన బంగారు ఆభరణాలు, నగదుతో ఉడాయించాడు. వెంటనే తేరుకున్న యజమాని అమలాపురం పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పట్టణ సీఐ పి.వీరబాబు తెలిపిన వివరాల ప్రకారం.. కోనసీమ జిల్లా అమలాపురం పట్టణానికి చెందిన జీకే రెస్టారెంట్ యజమాని గంగుమళ్ల షణ్ముకేశ్వరరావు అలియాస్ కాసుబాబు వద్ద అయినవిల్లి మండలం క్రాప గ్రామానికి చెందిన కంతేటి రాజు గత ఐదేళ్లుగా అకౌంటెంట్‌గా పనిచేస్తున్నాడు. ముమ్మిడివరంలోని సీఎస్ బ్యాంకులో కాసుబాబు బంగారు ఆభరణాలను కుదవ పెట్టుకున్నాడు. వాటిని విడిపించుకురమ్మని అక్కౌంటెంట్ రాజుకు నగదు ఇచ్చి ఈ నెల 26న పంపించాడు. బ్యాంకులో ఆభరణాలను విడిపించుకుని రూ2.25లక్షల మిగులు నగదుతో వెనుదిరిగాడు. ఆ తరువాత రూ.9.66 లక్షల విలువైన 322 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.2.25లక్షల నగదుతో ఉడాయించాడు. విషయం తెలుసుకున్న యజమాని కాసుబాబు ఈ నెల 27వ తేదీ రాత్రి అమలాపురం పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కాసుబాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

దైవ దర్శనానికొచ్చి.. కొలనులో కన్నుమూసి


మృతదేహాన్ని బయటకు తీసుకొస్తున్న పోలీసులు


మరణించిన చరణ్

అన్నవరంలో యువకుడి మృతి

అన్నవరం, మే 28 (ఆంధ్రజ్యోతి): సత్యదేవుడి చక్రస్నానం నిర్వహించేందుకు ఏర్పాటు చేసిన కొలనులో పడి యువకుడు మృతిచెందాడు. వివరాల్లోకి వెళితే కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం జగపతినగరానికి చెందిన వాసంశెట్టి వెంకటరమణ తన కుటుంబసభ్యులు 15మందితో బుధవారం అన్నవరం సత్యదేవుడి దర్శనానికి వచ్చారు. ముందు పంపా రిజర్వాయిర్‌కు చేరుకున్న వారిలో ముగ్గురు యువకులు స్నానానికి దిగారు. వీరిలో వాసంశెట్టి చరణ్ తేజ (16) కాలు జారి ఇటీవల సత్యదేవుడి కల్యాణోత్సవాల్లో చక్రస్నానం కోసం ఏర్పాటుచేసిన కొలనులో జారి పడి ఈత రాకపోవడంతో ఊపిరాడక మృతిచెందాడని అన్నవరం ఎస్‌ఐ హరిబాబు తెలిపారు. మృతదేహాన్ని ప్రత్తిపాడు ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేశామన్నారు. ఘటనా స్థలాన్ని దేవస్థానం ఈవో వీర్ల సుబ్బారావు పరిశీలించారు.

స్వగ్రామానికి బద్దే రాజేంద్రప్రసాద్ మృతదేహం

అమలాపురం, మే 28(ఆంధ్రజ్యోతి): కోనసీమ జిల్లా అల్లవరం మండలం వీరన్నమెరకకు చెందిన బద్దే రాజేంద్రప్రసాద్ మృతదేహాన్ని బుధవారం స్వచ్ఛంద సంస్థల సహకారంతో స్వగ్రామానికి తీసుకువచ్చారు. ఒమన్‌లో ఉంటున్న తన భర్త రాజేంద్రప్రసాద్ చనిపోయాడని అంటున్నారని, పూర్తి వివరాలు తెలియడం లేదని కలెక్టరేట్‌లో కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్‌కు భార్య బద్దే సుధ ఇటీవల వివరించింది. దాంతో సెంటర్ అధికారులు ఏపీ ఎన్నార్టీ ద్వారా భారత రాయబారి కార్యాలయాన్ని సంప్రదించారు. పూర్తిగా విచారించిన అనంతరం భారత రాయబారి కార్యాలయం రాజేంద్రప్రసాద్(పాస్‌పోర్టు నంబరు వి9142120) మరణాన్ని ధ్రువీకరించారు. ఒమన్ రాజ్యంలోని సూర్ పట్టణంలో నసీర్, అబ్దుల్లా, సయ్యద్, ఖమిస్, అల్‌అరైమి స్పాన్సర్‌షిప్‌లో రాజేంద్రప్రసాద్ ఉండేవాడని, ఈ నెల 20న చేసుకున్నట్టు వివరించారు. రాజేంద్రప్రసాద్ మృతదేహాన్ని దేశానికి తరలించేందుకు స్వచ్ఛంద సంస్థలు సహకారం అందించాయి. దాంతో బుధవారం కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ ప్రతినిధులు రాజేంద్రప్రసాద్ మృతదేహాన్ని స్వగ్రామానికి చేర్చారు.



వీరన్నమెరకకు చేరిన రాజేంద్రప్రసాద్ మృతదేహం

లారీ ఢీకొన్న ఘటనలో చిరతపూడి వాసి మృతి

అంబాజీపేట, మే 28 (ఆంధ్రజ్యోతి): దైవ దర్శనానికి వెళ్లి తిరిగొస్తుండగా లారీ ఢీకొన్న సంఘటనలో గాయపడి చికిత్స పొందుతున్న చిరతపూడి వాసి మామిడిశెట్టి వెంకటపతి (ముసలయ్య)(58) చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడు. ఈనెల 21న భద్రాచలం స్వామివారి దర్శనం చేసుకున్న కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం చిరతపూడి వస్తున్న సమయంలో కొత్తగూడెం వద్ద బొగ్గులారీ కారును ఢీకొనడంతో కనకదుర్గ, వెంకటరత్నం మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో తీవ్రగాయలైన ముసలయ్య, కోడలు జ్యోతిస్వరూప, మనవలు దీక్షిత, చేతన్లు చికిత్స పొందుతున్నారు. విజయవాడ మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ముసలయ్య బుధవారం మృతిచెందినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇప్పటికే ముసలయ్య భార్య కనకదుర్గ, కుమారుడు వెంకటరత్నం మృతితో ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ముసలయ్య మృతితో ఆ ప్రాంతం శోకసంద్రంలో మునిగిపోయింది.


ముసలయ్య (ఫైల్)

కూనవరం మండలంలో గాలివాన బీభత్సం

నాలుగు పశువుల మృతి

కూనవరం, మే 28 (ఆంధ్రజ్యోతి): అల్లూరి జిల్లా కూనవరం మండలంలో మంగళవారం రాత్రి భారీ వర్షం కురిసింది. ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో కుంభవృష్టి కురవటంతో ప్రజలు భయాందోళన చెందారు. 3 గంటలు ఏకధాటిగా వర్షం కురిసింది. 49.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఉరుములు, మెరుపుల కారణంగా ఇళ్లల్లోని విద్యుత్ పరికరాలు కాలిపోయాయి. కొంతమంది ఇళ్లల్లో ఫ్యాన్లు, విద్యుత్ మీటర్లు, ఇన్వెటర్లు కాలిపోయాయి. మండలంలోని టేకుబాక గ్రామంలో గాలివాన కారణంగా విద్యుత్ వైర్లు పడిపోవడంతో 4 పశువులు మరణించాయి.


టేకుబాక గ్రామంలో మరణించిన పశువులు

వ్యాన్‌పై నుంచి జారిపడి
ఇద్దరు గిరిజనులకు తీవ్రగాయాలు

వై.రామవరం, మే 28(ఆంధ్రజ్యోతి): ఓ శుభకార్యానికి వెళ్లి వస్తూ వ్యాన్‌పై నుంచి ప్రమాదవశాత్తు జారిపడి ఇద్దరు గిరిజనులు తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు. వివరాల్లోకి వెళ్తే.. అల్లూరి జిల్లా వై.రామవరం మండలం పి.ఎర్రగొండకు చెందిన కెచ్చల రామకృష్ణారెడ్డి, పల్లాల శ్రీనివాసరెడ్డిలు మరికొంతమందితో చామగడ్డ పంచాయితీ సింగవరంలో జరిగిన రజస్వల ఫంక్షన్‌కు వెళ్లారు. తిరుగు ప్రయాణంలో బొలెరో వ్యానులో వస్తుండగా వేగంగా నడపడంతో కుదుపులకు రాచపాలెం- పనసలపాలెం మధ్య ఇద్దరు జారి కింద పడిపోగా తలలకు తీవ్ర గాయాలయ్యాయి. ఇద్దరిని వై.రామవరం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా చికిత్స అందించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి రిఫర్ చేసినట్టు ఆసుపత్రి సూపరింటిండెంట్ రాహుల్,డాక్టర్ జీవన్ పేర్కొన్నారు.


తీవ్రంగా గాయపడిన రామకృష్ణారెడ్డి

వంటింట్లోకి దూరి.. అర్ధరాత్రి బంగారం కాజేసి..


చోరీ జరిగిన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న తిమ్మాపురం పోలీసులు

ఇంట్లో కుటుంబం నిద్రిస్తుండగా చోరీ

కాకినాడ జిల్లా తిమ్మాపురంలో ఘటన

సర్పవరం జంక్షన్, మే 28 (ఆంధ్రజ్యోతి): ఇంట్లో కుటుంబ సభ్యులంతా నిద్రపోతున్నారు. వంట గది కిటికీలోంచి తలుపునకు వేసిన గడియ తీసి ఇంట్లోకి ప్రవేశించి బీరువా తాళం తీసి దర్జాగా రూ.3 లక్షలు విలువైన బంగారు ఆభరణాలను దొంగలు ఎత్తుకుపోయిన సంఘటన తిమ్మాపురంలో జరిగింది. కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ మండలం తిమ్మాపురం పంచాయతీ సమీపంలోని రామకృష్ణనగర్‌లో కాంట్రాక్టర్ ముదునూరి సుబ్బరాజు నివాసం ఉంటున్నాడు. మంగళవారం రాత్రి భార్యభర్తలు ఒక గదిలో, కుమార్తె మరో గదిలో నిద్రించారు. అర్ధరాత్రి రెండు గంటల సమయంలో కుక్కలు అరిచిన శబ్దానికి కుమార్తె లేచి చూడగా ఎవరో పారిపోతున్నట్టు గుర్తించి తల్లిదండ్రులను నిద్ర లేపింది. వారు నిద్రలేచి చూడగా బీరువా తలుపు తెరిచి ఉన్నాయి. కంగారుగా వస్తువులను పరిశీలించగా చోరీకి గురైనట్టు గుర్తించి తిమ్మాపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదనపు ఎస్‌ఐ ఆర్‌వీఎన్ మూర్తి సిబ్బందితో కలిసి చోరీ జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. నిందితులు వంట గది పక్కన ఉన్న కిటికీలో నుంచి గడియ వేసేందుకు వినియోగించిన చిలుకను చాకచక్యంగా తీసి ఇంట్లోకి ప్రవేశించారు. అక్కడ గదిలో ఉన్న బీరువా తాళాలతో బీరువా లాకర్‌లో ఉంచిన సుమారు రూ.3 లక్షలు విలువైన బంగారు ఆభరణాలను తీసుకుని పరారయ్యారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఇన్‌చార్జి సీఐ బి.పెద్దిరాజు ఆదేశాలతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ మూర్తి తెలిపారు. చోరీ జరిగిన తీరును పరిశీలించి నిందితుల ఆచూకీ కోసం క్లూస్ టీమ్, పోలీసు జాగిలాలను రప్పించారు. వంట గదికి తాళం వేయకుండా గడియ పెట్టడంతో నిందితుడు కిటికీలో నుంచి సులువుగా గడియతీసి చోరీకి పాల్పడినట్టు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించినట్టు ఎస్‌ఐ తెలిపారు. ఇంట్లో నిద్రలో ఉండగా భార్యభర్తలపై మత్తు మందు చల్లి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు.

తిరుపతి వెళ్తే ఇల్లు దోపిడీ

రఘునాథపురంలో

బంగారం, వెండి ఆభరణాల అపహరణ

రాజానగరం, మే 28(ఆంధ్రజ్యోతి): తూర్పు గోదావరి జిల్లా రాజానగరం పోలీస్‌స్టేషన్ పరిధిలోని రఘునాథపురంలోని ఓ ఇంట్లో దొంగలు ప్రవేశించి విలువైన బంగారు ఆభరణాలు, వెండి సామగ్రిని అపహరించారు. గ్రామానికి చెందిన బల్లి వెంకటేశులు ఈనెల 25న బంధువులతో కలిసి తిరుపతి వేంకటేశ్వరస్వామి దర్శనానికి వెళ్లారు. ఈ నేపథ్యంలో దొంగలు ఇంట్లోకి ప్రవేశించి బీరువాలో బంగారు ఆభరణాలు, వెండి వస్తువులతో పాటు నగదును దోచుకున్నారు. 26న ఇంటి తలుపులు తెరిచి ఉండటాన్ని గమనించిన ఎదురింటి వాళ్లు వెంకటేశులుకు ఫోన్‌లో సమాచారం అందించారు. ఇంటికి వచ్చి చూసేసరికి బీరువాలో భద్రపర్చిన బంగారు లాకెట్, హారం, ఉంగరాలు, వెండి కంచం, చెంబు, కుందులతో పాటు కొంత నగదు అపహరణకు గురైనట్టు గుర్తించారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మొత్తం 64 గ్రాముల బంగారం, 850 గ్రాముల వెండి అపహరించినట్టు నిర్ధారించారు. వీటి విలువ రూ.1.77 లక్షలు ఉంటుందని అంచనా వేసినట్టు ఎస్‌ఐ నాగార్జున తెలిపారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు చెప్పారు.

రేపు రత్నగిరిపై యోగాంధ్ర

తెలుపురంగు వస్త్రాలు ధరించి

హాజరుకావాలి : ఈవో

అన్నవరం, మే 28 (ఆంధ్రజ్యోతి): 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని పర్యాటకశాఖ ఆధ్వర్యంలో యోగాంధ్రలో భాగంగా కాకినాడ జిల్లా అన్నవరం దేవస్థానంలో శుక్రవారం భారీస్థాయిలో కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు అధికారులు తెలిపారు. దీనికి సంబంధించి ఏర్పాట్లను బుధవారం ఈవో సుబ్బారావు, పీఆర్వో కృష్ణారావు పరిశీలించారు. శుక్రవారం గ్రామస్తులు, అన్నవరం దేవస్థానంలో పనిచేస్తున్న పురోహితులు, నాయీబ్రాహ్మణులు, ఇతర ఉద్యోగులందరూ ఆలయ ప్రాంగణంలో వార్షిక కల్యాణవేదిక వద్దకు ఉదయం 7 నుంచి 9వరకు జరిగే యోగా కార్యక్రమాలకు తెలుపురంగు వస్త్రాలు ధరించి హాజరుకావాలని ఈవో కోరారు.

ప్రసాదం కౌంటర్లో మద్యం తాగి ఉద్యోగి విధులు

చర్యలకు ఆదేశించిన అధికారులు

అన్నవరం దేవస్థానం కొండ దిగువున ప్రసాదం కౌంటర్లో ఒక ఉద్యోగి మద్యం తాగి విధులు నిర్వహించడంతో అతడిపై చర్యలకు అధికారులకు ఆదేశించారు. వివరాల్లోకి వెళితే సన్నిధి విభాగానికి చెందిన ఈశ్వరసాయి పృథ్వీతేజ బుధవారం టిక్కెట్ కౌంటర్లో విధులు నిర్వహిస్తున్నాడు. అయితే ప్రసాదం కొనుగోలు కోసం విచ్చేసిన భక్తుడితో వాగ్వాదానికి దిగడంతో అధికారులకు ఫిర్యాదు చేశాడు. దీంతో అతడికి బ్రీత్‌ఎన్‌లైజర్ పరీక్షలు నిర్వహించి మద్యం తాగినట్టు గుర్తించి విధుల నుంచి ఇంటికి పంపించారు. దీనిపై నివేదిక ఇచ్చినట్టు సన్నిధి విభాగ సూపరింటిండెంట్ యనమల అప్పారావు తెలిపారు.

మహిళ మెడలో గోల్డ్‌చైన్ లాక్కుని పరారీ

పిఠాపురం, మే 28 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పిఠాపురంలో మహిళ మెడలో బంగారు చైన్ లాక్కుని దుండగులు పరారయ్యారు. పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్సు సమీపంలో నివాసముంటున్న యాళ్ల సుజాత మంగళవారం రాత్రి జగ్గంపేట చర్చిలో జరిగిన ప్రార్ధనల్లో పాల్గొని తిరిగి ఇంటికి వస్తోంది. ఆ సమయంలో కారులో వచ్చిన గుర్తు తెలియని వ్యక్తులు తన మెడలో ఉన్న నాలుగు కాసుల బంగారు చైన్‌ను లాక్కుని పరారైనట్టు సుజాత పిఠాపురం పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు సమీపంలోని సీసీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు.

గంజాయితో ఏడుగురి అరెస్ట్


నిందితుల వివరాలు వెల్లడిస్తున్న రావులపాలెం పోలీసులు

రావులపాలెం, మే 28 (ఆంధ్రజ్యోతి): గంజాయితో ఏడుగురిని అరెస్ట్ చేసినట్టు రావులపాలెం పోలీసులు తెలిపారు. వివరాల ప్రకారం.. కోనసీమ జిల్లా రావులపాలెం మండలం ఐబలంక ఏటిగట్టు పక్కన రావిచెట్టు వద్ద అనుమానస్పందంగా ఏడుగురు వ్యక్తులు సంచరిస్తున్నట్టు సమాచారం వచ్చింది. దీంతో డీఎస్పీ సుంకర మురళీమోహన్ పర్యవేక్షణలో సీఐ ఎం.శేఖర్‌బాబు ఆధ్వర్యంలో ఎస్‌ఐ నాయుడు రాము సిబ్బందితో అక్కడికి వెళ్లి ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు.ఊబలంకకు చెందిన సత్తి భాస్కరవీరరెడ్డి, పసంగి సింహాద్రి, రావులపాలానికి చెందిన శిరిగినీడి పవన్, సత్తి వీర సత్యసాగర్ రెడ్డి, ఆత్రేయపురం మండలం మెర్లపాలానికి చెందిన వాసంశెట్టి చంద్రమౌళి, రావులపాలానికి చెందిన మల్లిడి కిరణ్‌రెడ్డి, ఆత్రేయపురం మండలం ర్యాలికి చెందిన మామిడిపల్లి నాగరాజులను అదుపులోకి తీసుకుని విచారించగా గంజాయి తాగడంతో పాటు అమ్మకానికి ప్రయత్నిస్తున్నట్టు తెలిసిందన్నారు. దీంతో రూ.5వేలు విలువైన 500 గ్రాముల గంజాయిని వారి నుంచి స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ పేర్కొన్నారు.

చింతూరులో ఇద్దరు...


చింతూరు బస్‌స్టేషన్ వద్ద పట్టుబడ్డ నిందితులు

చింతూరు, మే 28 (ఆంధ్రజ్యోతి): చింతూరు పోలీసులు బుధవారం గంజాయితో ఇద్దరిని అరెస్ట్ చేశారు. ఎస్‌ఐ రమేష్ కథనం మేరకు.. వాహన తనిఖీలు చేస్తుండగా బస్ స్టేషన్ వద్ద ఇద్దరు అనుమానాస్పదంగా కన్పించారు. దీంతో వారిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా వారి వద్ద 30కిలోల గంజాయి పట్టుబడింది. చిత్తూరు జిల్లాకు చెందిన గుండ్లఘటం రవిచంద్రన్ విజయ్, కండిగ రాజశేఖర్ ఒడిస్సాలో గంజాయి కొనుగోలు చేసి వయా చింతూరు మీదుగా తమిళనాడుకు గంజాయి తరలించే క్రమంలో పట్టుబడినట్టు ఎస్‌ఐ తెలిపారు. పట్టుబడిన గంజాయి విలువ రూ.1,50,000 ఉంటుందన్నారు. తహశీల్దార్ చిరంజీవి, వీఆర్వోలు సోడె సుబ్బారావు, సుజాత సిబ్బంది పాల్గొన్నారు.

‘లోవ’ హుండీల లెక్కింపులో అటెండర్ చేతివాటం

- రూ.500 నోట్ల కట్ట చోరీ
- సస్పెండ్ చేసిన అధికారులు

తుని రూరల్, మే 28 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లాలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రం తలుపులమ్మ లోవ దేవస్థానంలో బుధవారం జరిగిన హుండీల ఆదాయం లెక్కింపులో దేవస్థానం అటెండర్ ఎల్ఎస్‌వీ రమణ చేతివాటం చూపించాడు. 109 నోట్లు ఉన్న రూ.500 నోట్ల కట్టను దొంగిలించినట్టు సమాచారం అందడంతో ఆలయ అధికారులు సీసీ కెమెరాలను పరిశీలించారు. దీంతో హుండీ డబ్బులు చోరీ చేసినట్టు రుజువు కావడంతో అటెండర్‌ను విధుల నుంచి తొలగించారు. అతడిపై రూరల్ పోలీస్‌స్టేషన్ ఫిర్యాదు చేయనున్నట్టు ఈవో తెలిపారు. అయితే హుండీల లెక్కింపు జరిగే ప్రాంతంలో సంబంధిత ఉద్యోగి తప్పించుకునే ప్రయత్నంలో కింద పడినట్టు తెలిసింది. దీంతో స్వల్ప గాయాలు కాగా ఆలయ అధికారులు ఏరియా ఆసుపత్రికి తరలించినట్టు సమాచారం. లెక్కింపులో వివిధ విభాగాల ద్వారా రూ.42,28,836 ఆదాయం సమకూరినట్టు ఉప కమిషనర్, లోవ కార్యనిర్వహణాధికారి టి.విశ్వనాథరాజు పేర్కొన్నారు.


సస్పెండ్ అయిన అటెండర్ రమణ

కాకినాడ

• కాకినాడ సిటీ • రూరల్ • పిఠాపురం • పెద్దాపురం

వేళంగి పీహెచ్‌సీ సివిల్ అసిస్టెంట్ సర్జన్‌గా

డాక్టర్ అనూష

కరప, మే 28 (ఆంధ్రజ్యోతి): వేళంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సివిల్ అసిస్టెంట్ సర్జన్‌గా (సీఏఎస్) డాక్టర్ మోర్తా అనూష నియమితులయ్యారు. ఈ మేరకు వైద్య ఆరోగ్య శాఖ బుధవారం జీవో విడుదల చేసింది. ప్రస్తుతం ఈమె డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్నారు.


జేఎన్టీయూకేలో ఎన్టీఆర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉప కులపతి ప్రసాద్


జీజీహెచ్‌లో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న సూపరింటెండెంట్ లావణ్యకుమారి


సామర్లకోటలో నందమూరి జోహార్ అని నినాదాలు చేస్తున్న నాయకులు

ఘనంగా ఎన్టీఆర్ జయంతి

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు 102వ జయంతిని బుధవారం జిల్లా అంతటా ఘనంగా జరుపుకున్నారు. ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎన్టీఆర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగు జాతి గొప్పదనాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు అని కొనియాడారు.

కాకినాడ సిటీ, మే 28 (ఆంధ్రజ్యోతి): టీడీపీ జిల్లా కార్యాలయం, జిల్లా పరిషత్ సెంటర్లోని ఎన్టీఆర్ విగ్రహాలకు టీడీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జీజీహెచ్ బసవతారకం బస్ షెల్టర్ వద్ద పేదలకు అన్నదానం చేశారు. సంతచెరువు సెంటర్, దుమ్ములపేట, పర్లోవపేట, సంజయ్‌నగర్, కామేశ్వరి నగర్, పేర్రాజుపేట, ఫ్రేజర్‌పేట, జె.రామారావుపేట, భవన్నారాయణ సెంటర్‌లలో ఎన్టీఆర్ విగ్రహాలకు నాయకులు పూలమాలలు వేశారు. టీఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు గదుల సాయిబాబు, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పంతాడి రాజు, మాజీ కార్పొరేటర్ పలివెల రవి అనంతకుమార్, నాయకులు చింతా పేర్రాజు, గుజ్జు లక్ష్మణరావు, బొబ్బిలి గోవిందు, ఎంఏ సయ్యద్, అరదాడి శివ, గెద్దం పూర్ణ, పాలిక నాని, పసుపులేటి వెంకటేశ్వరరావు, మోసా పేతూరు, మేడిశెట్టి చిన్ని, సంగాని నాగూర్, మల్లాడి లోవరాజు, పోలిపల్లి జగన్, గోపిశెట్టి బూరయ్య, కస్తూర్, కొపనాతి నాగకుమారి, బత్తుల భవాని, కొల్లు కుమారి పాల్గొన్నారు.

ఎన్టీఆర్ చిత్రపటానికి నారా లోకేశ్ ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు పూలమాల వేశారు. పేద మహిళలకు ఐదు కిలోల రైస్ బ్యాగ్‌లు, చీరలు పంపిణీ చేశారు. అన్న ఎన్టీఆర్ జనార్దన్ క్యారేజ్ ద్వారా పేదలకు భోజన ఏర్పాట్లు చేశారు. ఫౌండేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెరుకూరి సాయిరాంవర్మ, జిల్లా అధ్యక్షుడు బత్తుల సూర్యప్రసాద్, రూరల్ అధ్యక్షుడు మండపాక నాగబాబు, అడపా జగదీష్, మండపాక వీర వెంకట సత్యనారాయణ, సభ్యులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ జయంతి సందర్భంగా శ్రీశ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో బోట్ క్లబ్ ఉమర్ ఆలీషా విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన మజ్జిగ చలివేంద్రాన్ని గౌరవ సలహాదారు తురగా సూర్యారావు ప్రారంభించారు. కొండేపూడి తాతబ్బాయి రచించిన కుసుమాక్షరాలు తేటగీతి సంపుటిని డాక్టర్ ఉమర్ ఆలీషా పీఠం కన్వీనర్ పేరూరి సూరిబాబు ఆవిష్కరించారు. కళా వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి తిరగటి విజయరత్నం, మహిళా విభాగం అధ్యక్షురాలు తిరగటి ప్రసన్నకుమారి, కార్యదర్శి వేదుల శ్రీరామశర్మ, ఎం.ఎల్లమాంబ, కె.వీరభద్రరావు, ఎస్కే బాషా, జీవీ లక్ష్మీనారాయణ, ఎంవీ లక్ష్మణరావు పాల్గొన్నారు.

జేఎన్టీయూకే (ఆంధ్రజ్యోతి): జేఎన్టీయూ సెనేట్ హాలులో ఎన్టీఆర్ చిత్రపటానికి ఉప కులపతి ప్రొఫెసర్ సీఎస్ఆర్కే ప్రసాద్, రెక్టార్ కేవీ రమణ, ఇన్‌చార్జి రిజిస్ట్రార్ వి.రవీంద్రనాథ్, ఓఎస్డీ కోటేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. డైరెక్టర్లు, మాజీ వైస్ చాన్సలర్లు, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, సీనియర్ ప్రొఫెసర్లు, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

జీజీహెచ్ (ఆంధ్రజ్యోతి): జీజీహెచ్‌లో ఎన్టీఆర్ చిత్రపటానికి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.లావణ్యకుమారి పూలమాల వేసి నివాళులర్పించారు. ఏడీ రమణమ్మ, జీజీహెచ్ ఉద్యోగుల సంఘం జేఏసీ అధ్యక్షుడు పాలపర్తి మూర్తిబాబు, గ్రేడ్-1 నర్సింగ్ సూపరింటెండెంట్ ఎన్.సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

సామర్లకోట (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మఠం సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ నేతలు పూలమాలలు వేశారు. నందమూరి జోహార్ అంటూ నినాదాలు పలికారు. కొత్తూరు, సంగీతరావుపేట, గణపతినగరంల్లో ఎన్టీఆర్ జయంతి నిర్వహించారు. వేట్లపాలెంలో మహాలక్ష్మి యూత్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి, గోదావరి గట్టున గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. జి.మేడపాడులో పాలకుర్తి శ్రీనుబాబు, పాలకుర్తి రవిబాబు, పెదబ్రహ్మదేవంలో తోటకూర శ్రీనివాస్, వీకే రాయపురంలో కుర్రా నారాయణస్వామి, గొల్లపల్లి సర్వేశ్వరరావు, మాధవపట్నంలో పెంకే వెంకటేష్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి జరిపారు. ఎంపీడీవో హిమ మహేశ్వరి, తహసీల్దారు కొవ్వూరి చంద్రశేఖర రెడ్డి ఎన్టీఆర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కరప (ఆంధ్రజ్యోతి): కరపలో ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ నేతలు చుండ్రు వెంకన్నరాయచౌదరి, కోటగిరి మహేంద్రబాబు (దొరగారు), గండి వెంకటేశ్వరరావు, బుంగా సింహాద్రి, మద్దూరి స్వామి, కాకర్ల బుజ్జిబాబు, ఆట్ల గోవిందరాజులు, వెలుగుల లచ్చారావు, గొల్లపల్లి బుజ్జి, చీపురపల్లి జయేంద్రబాబు, యాసలపు విష్ణు, యనమదల దొరబాబు పూలమాలలు వేశారు. ఎంపీడీవో మట్టపర్తి అనుపమ, డిప్యూటీ ఎంపీడీవో సలాది శ్రీనివాసరావు, ఏవో బీఎల్ నరసింహం ఎన్టీఆర్‌కు నివాళులర్పించారు. గొర్రిపూడిలో ఎన్టీఆర్ విగ్రహానికి తెలుగు యువత కాకినాడ పార్లమెంటరీ కార్యదర్శి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ దొరబాబు, బుజ్జి, సింహాద్రి, ఓలేటి సూర్యనారాయణ, కానూరి సురేష్ తదితరులు నివాళులర్పించారు.

సర్పవరం జంక్షన్ (ఆంధ్రజ్యోతి): రమణయ్యపేట ఏపీఎస్పీ 3వ బెటాలియన్‌లో ఎన్టీఆర్ చిత్రపటానికి కమాండెంట్ ఎం.నాగేంద్రరావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఆర్ఐలు అజయ్‌కుమార్, విఠలేశ్వరరావు, రవిశంకర్, ఏవో మురళీమోహన్‌రావు, యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీరామ్ పాల్గొన్నారు. పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన ఏపీఎస్పీ హైస్కూలు విద్యార్థులు, ఇంటర్ విద్యార్థులకు బహుమతులను వలసపాకలలోని నటరత్న కళామందిర్ వ్యవస్థాపకుడు పి.చంద్రమౌళి అందించారు. సర్పవరం జంక్షన్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి మాజీ ఎంపీటీసీ కొండా వినాయక్, టీడీపీ నాయకులు వాసిరెడ్డి జ్యోతి, కోనాల కృష్ణ, జంక్షన్ బాబ్జీ, కోటేశ్వరరావు పూలమాల లు వేసి నివాళులర్పించారు.

పిఠాపురం (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి ఆ పార్టీ నాయకుడు ఎస్వీఎస్ రవివర్మ, ఇతర నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వీట్లు పంపిణీ చేశారు. నాయకులు కొండేపూడి సూర్యప్రకాష్, సోము సత్యనారాయణ, నామా దొరబాబు, నల్లా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గొల్లప్రోలు/గొల్లప్రోలు రూరల్ (ఆంధ్రజ్యోతి): గొల్లప్రోలు మెయిన్‌రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ పట్టణ శాఖ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు, నాయకులు బస్సా సత్యనారాయణ, గుళ్ల సుబ్బన్న, పడాల ఏసువెంకటరమణ, దువ్వా తాతాజీ పూలమాలలు వేశారు. తాటిపర్తిలో ఎన్టీఆర్ విగ్రహానికి మాజీ జడ్పీటీసీ మడికి సన్యాసిరావు, చేనేత సొసైటీ మాజీ అధ్యక్షుడు పడాల అప్పారావు పూలమాలలు వేశారు. చేబ్రోలు, దుర్గాడ గ్రామాల్లో ఎన్టీఆర్ జయంతి నిర్వహించారు.


కాకినాడలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న నారా లోకేశ్ ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు


కాకినాడలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలో పాల్గొన్న నాయకులు


కాకినాడ రూరల్ రమణయ్యపేట ఏపీఎస్పీ 3వ బెటాలియన్‌లో ఎన్టీఆర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కమాండెంట్ నాగేంద్రరావు


కరపలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు


కాకినాడ రూరల్ సర్పవరం జంక్షన్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న టీడీపీ నాయకులు


పిఠాపురంలోని టీడీపీ కార్యాలయంలో...


గొల్లప్రోలులో...


గొల్లప్రోలు మండలం తాటిపర్తిలో...

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కొత్తపల్లి, మే 28 (ఆంధ్రజ్యోతి): కొత్తపల్లి 33/11కేవీ సబ్ స్టేషన్ పరిధిలోని నాగులాపల్లి ఫీడర్ వార్షిక మరమ్మతుల కారణంగా శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని పెద్దాపురం డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏవీడీఎస్ ప్రభాకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. యండపల్లి, నాగులాపల్లి, ఉప్పర గూడెం, నాగులాపల్లి, పొన్నాడ, రమణక్కపేట, వాకతిప్ప ఎండీపేట, యండపల్లి జంక్షన్, సూరప్ప రక్షిత మంచి నీటి పథకం పరిధిలో ఉదయం ఆరు నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.


బాక్స్ క్రికెట్‌ను ప్రారంభిస్తున్న డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబు

'క్రీడలపై మక్కువ పెంచుకోవాలి'

పెద్దాపురం, మే 28 (ఆంధ్రజ్యోతి): యువత క్రీడలపై మక్కువ పెంచుకోవాలని డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) కోరారు. మండలంలోని పులిమేరులో బాక్స్ క్రికెట్‌ను ఆయన బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో శివదత్, తుమ్మల నాని, వంగలపూడి దుర్గాజీ, జట్ల విజయ్, రాంబాబు, బుజ్జి, వెంకటేష్ పాల్గొన్నారు.

మరిడమ్మకు జిల్లా జడ్జి పూజలు

పెద్దాపురం, మే 28 (ఆంధ్రజ్యోతి): మరిడమ్మ సన్నిధికి కాకినాడ ఆరవ అదనపు జిల్లా కోర్టు జడ్జి పి.గోవర్ధన్ బుధవారం విచ్చేశారు. ఆయనకు సహాయ కమిషనరు కురం విజయలక్ష్మి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనం అనంతరం పండితులు వేదాశీర్వచనం ఇచ్చి ప్రసాదాలు అందజేశారు.

పిఠాపురంలో యోగాంధ్ర

పిఠాపురం, మే 28 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని సినిమా సెంటర్లో గల చిన్న మాంబ పార్కు వద్ద బుధవారం పురపాలక సంఘం ఆధ్వర్యంలో యోగాంధ్ర నిర్వహించారు. యోగా గురువులు వనం సత్యప్రియ, జ్యోతుల నాగేశ్వరరావు యోగాసనాల గురించి వివరించారు. జనసేన పిఠాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ యోగాతో శారీరక, మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. మునిసిపల్ కమిషనరు కనకారావు, ఐసీడీఎస్ సీడీపీవో సీహెచ్ఎస్కే దుర్గాదేవి, ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ నీరజ, యోగా కోచ్‌లు వి.వెంకట్, స్నిగ్ధ, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, జనసేన నాయకులు పాల్గొన్నారు.


సావర్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

సావర్కర్ జయంతి

కార్పొరేషన్ (కాకినాడ), మే 28 (ఆంధ్రజ్యోతి): బ్రిటిష్ అధికారాన్ని ధిక్కరించి స్వాతంత్ర్య పోరాటం చేసిన విప్లవవీరుడు వినాయక్ దామోదర్ సావర్కర్ జయంతిని బీజేపీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. సావర్కర్ చిత్రపటానికి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అహల్యాబాయి జయంతి

సామర్లకోట, మే 28 (ఆంధ్రజ్యోతి): కుమారరామ భీమేశ్వరాలయం ఆవరణలో బుధవారం రాణి అహల్యాబాయి హోల్కర్ 300వ జయంతి నిర్వహించారు. ఆమె చిత్రపటానికి బీజేపీ నాయకులు వల్లూరి బుల్లియ్య, కూనంశెట్టి అర్జునరావు, తుమ్మలపల్లి శివ, రఘు, సాయి, చిట్టిబాబు, ఎన్.శ్రీను, ఎస్.వెంకటేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

తిమ్మాపురం ఎస్ఐగా గణేష్‌కుమార్



సర్పవరం జంక్షన్, మే 28 (ఆంధ్రజ్యోతి): తిమ్మాపురం ఎస్ఐగా వై.గణేష్‌కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ, చోరీల నియంత్రణ, గంజాయి, అక్రమ నాటుసారా నియంత్రణకు కృషి చేస్తానన్నారు. గణేష్‌కుమార్‌కు అదనపు ఎస్ఐ ఆర్వీఎస్ మూర్తి, సిబ్బంది అభినందనలు తెలిపారు.


టీడీపీలో చేరిన వారికి కండువాలు కప్పి అభినందిస్తున్న మంత్రి సుభాష్

టీడీపీలో పలువురి చేరిక

కాజులూరు (కరప), మే 28 (ఆంధ్రజ్యోతి): కాజులూరు మండలానికి చెందిన పలువురు వైసీపీ నాయకులు బుధవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. మహానాడు వేదిక సాక్షిగా రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ సమక్షంలో వారు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కాజులూరు మండల సర్పంచ్‌ల సమాఖ్య మాజీ అధ్యక్షురాలు, బంధనపూడి మాజీ సర్పంచ్ జక్కన సూర్యకుమారి, భర్త రాజేష్, గొల్లపాలెం మాజీ సర్పంచ్ వడ్డే సత్యవతి, భర్త కొండబాబు, యువ నాయకుడు తలాటం సత్తిరాజు తదితరులు పార్టీలో చేరగా వారికి మంత్రి సుభాష్ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న కృషి, మంత్రి సుభాష్ అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలకు ఆకర్షితులమై టీడీపీలో చేరామని తెలిపారు.

పేదలకు అల్పాహారం ప్యాకెట్లు

కాకినాడ సిటీ, మే 28 (ఆంధ్రజ్యోతి): సామాజిక సేవలో భాగంగా మలబార్ గ్రూప్ 'ది హంగర్ ఫ్రీ వరల్డ్' పథకం ద్వారా నగరంలో పేదలకు అల్పాహారం ప్యాకెట్లు పంపిణీ చేసే వాహనాన్ని రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్ బుధవారం ప్రారంభించారు. దేవాలయం వీధిలోని షోరూం వద్ద జరిగిన కార్యక్రమంలో మలబార్ గ్రూప్ డైరెక్టర్ అఖిల్ సత్యజిత్ నాయర్, రీజనల్ మెడికల్ ఆఫీసర్ పద్మ శశిధర్, షోరూమ్ మేనేజరు సాయిశ్రీకాంత్, మార్కెటింగ్ ఇన్‌చార్జి పి.శ్రీరామ్ పాల్గొన్నారు.


వాహనాన్ని ప్రారంభిస్తున్న సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్ సుధీర్

క్లోజర్ పనులు ప్రారంభం

గొల్లప్రోలు, మే 28 (ఆంధ్రజ్యోతి): పీబీసీ పరిధిలో క్లోజర్ పనులను గొల్లప్రోలు వద్ద జనసేన పిఠాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు, గోదావరి ఈస్ట్రన్ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ మురాలశెట్టి సునీల్‌కుమార్ బుధవారం ప్రారంభించారు. రూ.50లక్షల వ్యయంతో 14 పంట కాలువల్లో గుర్రపు డెక్క, పూడిక తొలగింపు, షట్టర్ల ఏర్పాటు పనులు నిర్వహించనున్నారు. ఖరీఫ్ సాగు ప్రారంభం నాటికి పనులు పూర్తి చేయనున్నామని వారు తెలిపారు. కార్యక్రమంలో పీబీసీ డిస్ట్రిబ్యూటరీ కమిటీ వైస్ చైర్మన్ దువ్వ కొండలరావు, జనసేన నాయకులు కదారి తమ్మయ్యనాయుడు, బస్సా చిట్టిబాబు, అన్నందేవర పట్టాభిరామయ్య పాల్గొన్నారు.



విరాళం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే దొరబాబు

ఆలయానికి రూ.50వేలు విరాళం

పిఠాపురం రూరల్, మే 28 (ఆంధ్రజ్యోతి): పిఠాపురం మండలం చిత్రాడ ఈబీసీ కాలనీలోని విజయదుర్గ భవానీ అమ్మవారి ఆలయానికి మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు రూ.50వేలు విరాళం ప్రకటించారు. బుధవారం జరిగిన కార్యక్రమంలో ఈ మొత్తాన్ని ఆలయ కమిటీ ప్రతినిధులకు అందజేశారు.

మాలిక్యులర్ డాకింగ్ ఔషధ పరిశోధనపై శిక్షణ

కాకినాడ రూరల్, మే 28 (ఆంధ్రజ్యోతి): కాకినాడ విద్యుత్ నగర్‌లోని ఐడియల్ డిగ్రీ కళాశాలలో అధ్యాపకులకు మాలిక్యులర్ డాకింగ్ ఔషధ పరిశోధనపై శిక్షణ తరగతులను కార్యదర్శి, కరస్పాండెంట్ డాక్టర్ పి.చిరంజీవినీకుమారి బుధవారం ప్రారంభించారు. ఏయూ ప్రొఫెసర్ డాక్టర్ జీవీ రమణ మాట్లాడుతూ కంప్యూటర్ సాంకేతికత ఆధారంగా ఔషధ అణువులు ఒక నిర్దిష్టమైన జీవకణం మీద ఎలా పనిచేస్తున్నాయో తెలుసుకోగలుగుతామన్నారు. ఈ పద్ధతి ఆధారంగా కొత్త ఔషధాల రూపకల్పన చాలా సులువవుతుందన్నారు. ఎలుకలు వంటి జీవులపై ప్రయోగాలు చేయాల్సిన అవసరం ఉండదని వివరించారు. కళాశాల అకడమిక్ డైరెక్టర్ మెర్ల రంజిత్, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ కేఎస్ వాసు, కన్వీనర్ డాక్టర్ పి.ప్రసూన, సమన్వయకర్తలు రాజు, లోవరాజు, శ్రీనివాస్, వినోద్, దీక్షిత్, కిరణ్, సయ్యద్, కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



అధ్యాపకులకు శిక్షణ ఇస్తున్న ఆంధ్రా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ రమణ

'యోగాపై అవగాహన పెంపొందించాలి'

కరప, మే 28 (ఆంధ్రజ్యోతి): యోగ, ధ్యానం పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించాలని ఎంపీడీవో మట్టపర్తి అనుపమ సూచించారు. స్థానిక చంద్రన్న సమావేశ మందిరంలో గ్రామ స్థాయి యోగ శిక్షకులకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతుల్లో బుధవారం ఆమె మాట్లాడారు. యోగ వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయని, ధ్యానంతో మానసిక ప్రశాంతత ఏర్పడి ఉల్లాసంగా జీవించడం సాధ్యమవుతుందన్నారు. అనంతరం శిక్షణ పొందిన ముగ్గురు మాస్టర్ ట్రైనీలు గ్రామ ట్రైనీలతో కలిసి యోగాసనాలు వేశారు. ఎంపీడీవో కార్యాలయం నుంచి ర్యాలీగా బయల్దేరి బజార్ సెంటర్లో మానవహారం నిర్మించారు. డిప్యూటీ ఎంపీడీవో సలాది శ్రీనివాసరావు, ఏవో బీఎల్ నరసింహం, మాస్టర్ ట్రైనీలు నాగలింగేశ్వరరావు, బి.చంద్రశేఖర్, కృష్ణ, కార్యదర్శులు బ్రహ్మానందరావు, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

గొర్రిపూడి హైస్కూల్ ఆవరణలో గురజనాపల్లి ఆయుష్ డాక్టర్ దివ్యబిందు, యోగా గురువు పి.లోవరాజు ఆధ్వర్యంలో యోగా కాంపిటీషన్, అవగాహన ర్యాలీ జరిగాయి. సర్పంచ్ కానూరి రమాదేవి, పంచాయతీ కార్యదర్శి ఎస్.వీరబాబు, నీటి సంఘం అధ్యక్షుడు జోకా తాతాజీ, అనుకుల రాంబాబు, పుణ్యమంతుల అన్నవరం తదితరులు పాల్గొన్నారు.



యోగాంధ్ర ర్యాలీలో పాల్గొన్న ఎంపీడీవో అనుపమ, అధికారులు

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

గండేపల్లి , మే 28 (ఆంధ్రజ్యోతి): మండలంలో సింగరంపాలెంలో నూతనంగా నిర్మాణం చేస్తున్న విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం పనుల్లో భాగంగా గండేపల్లి, రామయంపాలెం, సింగరంపాలెం, గ్రామాలకు గురువారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎలక్ట్రికల్ ఈఈ బి.వీరభద్రరావు, గండేపల్లి ఏఈ కిరణ్ కిషోర్ తెలిపారు. అలాగే సాయంత్రం 3 నుంచి 6 గంటల వరకు కూడా విద్యుత్ అంతరాయం కలుగుతుందని ప్రజలు సహకరించాలని కోరారు.

రంపచోడవరం

• రంపచోడవరం • మారేడుమిల్లి • దేవీపట్నం • రాజవొమ్మంగి • అడ్డతీగల • గంగవరం • వై రామవరం • చింతూరు • కూనవరం • వీఆర్ పురం • ఎటపాక



చింతూరులో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు



దేవీపట్నంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న టీడీపీ నాయకులు

చిరస్మరణీయుడు ఎన్టీఆర్

• జయంతి వేడుకల్లో వక్తలు • ఎన్టీఆర్ విగ్రహాలకు టీడీపీ నేతల నివాళి



మోతుగూడెంలో ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న లోయర్ సీలేరు ఏపీ జెన్‌కో అధికారులు

చింతూరు, మే 28(ఆంధ్రజ్యోతి): నందమూరి తారక రామారావు జయంతిని బుధవారం చింతూరు టీడీపీ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ మండల అధ్యక్షుడు ఇల్లా చిన్నారెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ పేదల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలను వివరించారు. ఆదివాసీల అభ్యున్నతి కోసం జీవో 3 జారీ చేయడం, పలు పథకాలు ఆదివాసీలకు అందించారన్నారు. కార్యక్రమంలో పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఓబిళ్ళనేని రామారావు చౌదరి, ఎండీ జహంగీర్, పార్టీ సీనియర్ నాయకులు పొదిలి రామారావు, మల్లెల వెంకటేశ్వరరావు, సురేష్‌కుమార్, ఆసిఫ్, నరసింహరావు, తుర్రం ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

వీఆర్‌పురం, (ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ జయంతి వేడుకలు మండల కేంద్రం రేఖపల్లి జంక్షన్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్‌చేసి స్వీట్లు పంచారు. అనంతరం జడ్పీటీసీ వాళ్ల రంగారెడ్డి, మాజీ జడ్పీటీసీ ముత్యాల రామారావు మాట్లాడుతూ ఎన్టీఆర్ బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగు నింపారన్నారు. కార్యక్రమంలో ఆచంటి శ్రీను, బొర్ర నరేష్‌కుమార్, బీరక సూర్యప్రకాష్‌రావు, ముత్యాల సిద్ధార్థ, జంగాల మల్లికార్జునరావు, గొంది చంద్రయ్య, బురక కన్నారావు, సవలం రాజు, మామిడి రాజు, బొర్ర ఆది తదితరులు పాల్గొన్నారు.

అడ్డతీగల, (ఆంధ్రజ్యోతి): అడ్డతీగల ప్రధాన రహదారిపై ఉన్న టీడీపీ కార్యాలయం ఆవరణలో ఎన్టీఆర్ జయంతిని స్థానిక నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు యడ్ల శ్రీనివాస్, వంకా సతీష్, మెంబర్ అప్పారావు, కేశనకుర్తి ఆనందరావు, చెక్కా అబ్బులు, డొక్కపాలేం రెడ్డి, వంకా చిన్నా, ప్రదీప్, శ్రీనివాస్, కామన కృష్ణమూర్తి, వీరలక్ష్మి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలుగు ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మహనీయుడు ఎన్టీఆర్

ఎటపాక, (ఆంధ్రజ్యోతి): తెలుగు ప్రజల ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మహనీయుడు ఎన్టీఆర్ అని టీడీపీ అరకు పార్లమెంటరీ కార్యదర్శి ముప్పా శ్రీనివాస్, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు పేర్కొన్నారు. బుధవారం ఎన్టీఆర్ జయంతి వేడుకలను పురుషోత్తపట్నం, సీతాపురం, నెల్లిపాక, ఎటపాక తదితర గ్రామాల్లో నిర్వహించారు. ఈసందర్భంగా ఎన్టీఆర్‌కు నివాళులర్పించారు. కార్యక్రమంలో పూరేటి వెంకటేశ్వరరావు, దొంతు మంగేశ్వరరావు, బొల్లా పుల్లయ్య, డి.రాజు తదితరులు పాల్గొన్నారు.

మోతుగూడెం, (ఆంధ్రజ్యోతి): లోయర్ సీలేరు ఏపీ జెన్కో చీఫ్ ఇంజనీర్ కార్యాలయం వద్ద ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సూపరింటెండెంట్ ఇంజనీర్ చిన కామేశ్వరరావు మాట్లాడుతూ మహిళలకు ఆస్తిహక్కు, పేదలకు రూ.2కిలో బియ్యం తదితర పథకాలు అమలు చేశారన్నారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వరప్రసాద్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ ప్రసాద్, పీవో సాజిద్ ఆలీ, జేఏవోలు ఆనంద్, కిరణ్, నరసింహమూర్తి, కామేశ్వరరావు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

డొంకరాయిలో ఎంపీటీసీ కరకా వెంకటరమణ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు నిర్వహించారు. తొలుత పార్టీ జెండా ఎగురవేసి తరువాత స్థానిక ఎన్టీఆర్ భవనం వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు.

అనంతరం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎంపీటీసీ రమణ మాట్లాడుతూ పేదలకు అనేక సంక్షేమ పథకాలు అందించారన్నారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు నీలాపు సత్యనారాయణ, గురప్ప, యాకోబు, ప్రేమకిరణ్, నరసింహమూర్తి, రత్నంరాజు, దేవి, వేణు, త్రినాథ్, శివ, సూరి, రాజు, రమణ, దేవి, శాంతి, పలు వర్తక సంఘాల సభ్యులు, ఆటో యూనియన్ సభ్యులు, డ్వాక్రా సంఘాల సభ్యులు పాల్గొన్నారు. హాజరైన మహిళలకు రమణ రవికలు, అల్పాహారం అందించారు.

ఇందుకూరుపేటలో ఎన్టీఆర్ జయంతి

దేవీపట్నం, (ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఇందుకూరుపేట గ్రామంలో మండల నాయకుల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి ముంద్రు మధుసూదనరావు, దేవీపట్నం సర్పంచ్ కుంజం రాజమణి, గ్రామ కమిటీ అధ్యక్షుడు పోతుల శ్రీనివాసులు, సీనియర్ నాయకులు పూలమాలల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పార్టీ మాజీ మండల అధ్యక్షుడు తైలం గంగధార్, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకుడు గోళ్ల చంటిబాబు తదితరులు పాల్గొన్నారు

కడపలో దేవీపట్నం టీడీపీ నాయకులు

దేవీపట్నం, (ఆంధ్రజ్యోతి): కడపలో నిర్వహిస్తున్న మహానాడులో దేవీపట్నం నాయకులు సందడి చేశారు. ముఖ్య నాయకుల కటౌట్ వద్ద ఫొటోలు దిగారు. పార్టీ మండలం కన్వీనర్ మరిశెట్ల వెంకటేశ్వరరావు, ముచ్చు వీరవెంకట సత్యనారాయణ, కుంజం శివ, దొర సత్యం రాజు, కరణం సత్తిబాబు, అంజిరెడ్డి, ఇందుకూరుపేట, ఇందుకూరు, పాముగండి చొప్పకొండ, శరభవరం, దేవారం తదితర గ్రామాల నాయకులు మహానాడుకు తరలి వెళ్లారు.

రంపచోడవరం,(ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ జయంతిని అడబాల బాపిరాజు ఆధ్వర్యంలో రంపచోడవరంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో ఎన్టీఆర్ విగ్రహం వద్ద కేక్ కటింగ్ చేశారు.



వీఆర్‌పురంలోని రేఖపల్లిలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద వేడుకల దృశ్యం

ఈసందర్భంగా బాపిరాజు మాట్లాడుతూ పేదలకు కిలో బియ్యం రెండు రూపాయలకే ఇచ్చిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పెంటపాటి అనంతమోహన్, పాటోజు సురేష్, సలాది బాపిరాజు, వై.నిరంజనీదేవి, కారం సింహాచలం, పండా బాబి, పాకలపాటి సూర్యనారాయణ రాజు, దిడ్డి జనార్దన్, షేక్ ఇబ్రహీం, ఎం.వీరబాబు, రవణ, బుడ్డిగ వరప్రసాద్, సురేష్, షేక్ మీరా, షేక్ రబ్బాని, కడబాల గణపతి, మల్లిన రామకృష్ణ, అన్నిక అప్పారావు, పల్లాల మంగిరెడ్డి, వై.భూషక్రం పాల్గొన్నారు.

కూనవరం, (ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ జయంతి వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కోతుల గుట్ట ఆసుపత్రిలో రోగులకు పండ్లు, పాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎడవల్లి భాస్కరరావు, పోడియం అప్పారావు, బరపాటి ప్రకాష్, గడ్డిపాటి ప్రసాద్, నోముల సత్యనారాయణ, మాజీ జడ్పీటీసీ కన్యకా పరమేశ్వరి, ఎస్.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వై.రామవరం, (ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ జయంతి వేడుకలు బుధవారం వై.రామవరంలో నాయకులు ఘనంగా జరిపారు. టీడీపీ మండల నాయకుడు గొర్లె శ్రీకాంత్ ఆధ్వరంలో బస్టాండ్ సెంటర్‌లో ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఆసుపత్రిలో రోగులకు రొట్టెలు, బిస్కెట్ ప్యాకెట్లు అందించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు రెడ్డి సత్యనారాయణ, మహిళా అధ్యక్షురాలు ఎం.రామలక్ష్మి, సావిత్రి, రత్నం, ఇందిర కుప్పా శ్రీను, సిద్దినాతీ శ్రీనివాస్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



వై.రామవరంలో ఎన్టీఆర్ జయంతి వేడుకల్లో టీడీపీ శ్రేణులు



రంపచోడవరంలో కేక్ కటింగ్ చేస్తున్న టీడీపీ నాయకులు

జగ్గంపేట

• జగ్గంపేట • తుని • ప్రత్తిపాడు

యుగ పురుషుడు ఎన్టీఆర్

• ఘనంగా ఎన్టీఆర్ జయంతి
• ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన నాయకులు



జగ్గంపేట, గండేపల్లి మండలం యల్లమిల్లిలో, అన్నవరంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు

జగ్గంపేట, మే 28 (ఆంధ్రజ్యోతి): యుగ పురుషుడు ఎన్టీఆర్ అని పలువురు నాయకులు అన్నారు. జగ్గంపేటలోని ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. బుధవారం టీడీపీ నాయకులు జీను మణిబాబు, పాలచర్ల నాగేంద్రచౌదరి, పాం ద్రంగి రాంబాబు ఆధ్వర్యంలో నివాళులర్పించారు. 4రోడ్ల కూడలిలో ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలల వేశారు. కమ్యూనిటీ హెల్త్‌సెంటర్‌లో రోగులకు పాలు, రొట్టెలు, పంపిణీ చేశారు. కొత్త కొండబాబు, సాంబత్తుల చంద్రశేఖర్, బద్ది సురేష్, పిల్లా మహేష్, కందుల వీరబాబు, ఆయిల్ స్వామి, డేగల సత్యనారాయణ కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే రాజపూడి, కాట్రావుపల్లి, మల్లిసాల గ్రామాల్లో వేడుకలు నిర్వహించారు.

గడేంపల్లి: దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. యల్లమిల్లి, గండేపల్లి గ్రామాల్లో ఎన్టీఆర్ విగ్రాహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మద్దిపూడి సత్యనారాయణ, మాదిరెడ్డి కృష్ణార్జున, సుంకవిల్లి వీర వెంకట సత్యనారాయణ, సాయి, టీడీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కోటనందూరు: కేఏ.మల్లవరంలో టీడీపీ మండలాధ్యక్షుడు గాడి రాజుబాబు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో పెంకోట భాస్కర్ సత్యనారాయణ, డి.చిరంజీవిరాజు, గొర్లి అచ్చియ్యనాయుడు, అంకంరెడ్డి బుల్లిబాబు, చిటికేల సత్యనారాయణ, ఎర్రా చినసత్యనారాయణ, షేక్.నవాబ్‌జానీ, వి.గోపి, లగుడు సత్య నారాయణ పాల్గొన్నారు.

ఏలేశ్వరం: పట్టణంలో కౌన్సిలర్ అలమండ చలమయ్య నివాసం వద్ద నగర పంచాయతీ చైర్ పర్సన్ అలమండ సత్యవతి నేతృత్వంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలులర్పించి కేక్ కట్ చేసి స్థానికులకు పంచారు. మెయిన్ రోడ్డులో నగర పంచాయతీ మాజీ వైస్ చైర్మన్ పైల సత్యనారాయణ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. టీడీపీ నాయకులు వైభోగుల సుబ్బారావు, బూర్లు సత్తిబాబు, బెల్లాని శ్రీను, పసుపులేటి శ్రీనివాస్, బోద చిరంజీవి. కోటపాటి బసవయ్య, సామంతుల భక్తాంజనేయులు, సతివాడ శ్రీనివాస్, సామంతుల ఫణి కుమార్, బంక సూర్యనారాయణ పాల్గొన్నారు.

కిర్లంపూడి: కిర్లంపూడి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బి.హరి కృష్ణ ఆధ్వర్యంలో చేపట్టారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ఆయన రాష్ట్రానికి చేసిన సేవలను గుర్తుచేశారు.

తునిరూరల్: ఎన్టీఆర్ చిరస్మరణీయుడని తుని మున్సిపల్ చైర్‌పర్సన్ భువన సుందరి అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తేటగుంట టీడీపీ క్యాంపు కార్యాలయంలో టీడీపీ శ్రేణులు, కార్యకర్తలు వేడుకలు చేశారు. తేటగుంటలో జరిగిన వేడుకల్లో తేటగుంట మాజీ సర్పంచ్ గజ్జి అప్పలరాజు, గజ్జి రాంబాబు, కొల్లు సత్యనారాయణ, పప్పు నవీన్, కోన కన్నారావు పాల్గొన్నారు.

అన్నవరం: అన్నవరంలో ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ శ్రేణులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు మడ్డు వీరబాబు, వీర్ల సూరిబాబు, కడుపుకుట్ల కృష్ణ, శ్రీను, సప్పా సత్తిబాబు సోము సురేష్ పాల్గొన్నారు.

తొండంగి: బెండపూడిలో సాధనాల నూకరాజు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఏవినగరంలో టీడీపీ సీనియర్ నేత యనమల నాగేశ్వర్రావు పూలమాల వేసి నివాళులర్పించారు. తొండంగి, శృంగవృక్షం గ్రామాల్లో జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.

ప్రత్తిపాడు: ఎన్టీఆర్ 102వ జయంతి సందర్భంగా చినశంకర్లపూడిలో మాజీ ఎంపీటీసీ మిరియాల శ్రీను ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు దుర్గామాత జంక్షన్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మిరియాల వెంకట్రాజు,కాసెం సత్తిబాబు, కొట్టిటి వెంకట్రావు, కాసెపు నాగేంద్ర మహేంద్ర, హరిబాబు,రామిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.

రౌతులపూడి: రౌతులపూడి గ్రామంలో ఎన్టీఆర్ జయంతిని కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. యువనేత ఇటంశెట్టి అశోక్ నివాసంలో కేక్ కట్‌చేసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీడీపీ గ్రామ అధ్యక్షుడు శెట్టిరమణ, ఆసుపత్రి డైరెక్టర్ బండారు సత్తిబాబు, యువనేత ఇటంశెట్టి అశోక్, పైల దివాణం, ఊటా ప్రసాద్ పాల్గొన్నారు.

మానసిక వికాసానికి యోగా దోహదం

తొండంగి, మే 28 (ఆంధ్రజ్యోతి): మానవ మానసిక వికాసానికి యోగా దోహదపడుతుందని ఎంపీడీవో రాజేశ్వర్రావు అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో తహశీల్దార్ మురార్జీతో కలిసి యోగాంధ్రలో శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. యోగా తో రోగాలు దూరం కావడమే కాకుండా మానసిక ఆరోగ్యం చేకూరుతుందన్నారు. యోగా శిక్షకుల ఆధ్వర్యంలో విచ్చేసిన వివిధ శాఖల సిబ్బంది యోగాసనాలు వేశారు. మానవహారంగా ఏర్పడి యోగా ప్రతిజ్ఞ చేశారు. అనంతరం గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్ఐ రాజారావు, కార్యదర్శి రాజబాబు వీఆర్వోలు, పంచాయితీ కార్యదర్శిలు పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

ప్రత్తిపాడు, మే 28 (ఆంధ్రజ్యోతి): యోగాతో సంపూర్ణ ఆరోగ్యంతో పాటు జీవన శైలి మార్పు ఏర్పడుతుందని జిల్లా బీసీ కార్పొరేషన్ ఈడీ, ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రత్యేకాధికారి ఎ.శ్రీనివాసరావు చెప్పారు. స్థానిక లయన్స్ కమ్యూనిటీ హాల్లో బుధవారం మండలంలోని 176 యోగా ట్రైనర్లకు బుధవారం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ట్రైనర్లతో పాటు ప్రధాన శిక్షణా నిర్వాహకులు, పలు యోగాసనాలు వేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఎం.సూర్యప్రభ, ఎంపీడీవో ఎంవీఆర్ కుమార్‌బాబు, ధర్మవరం ధ్యాన మండలి అధ్యక్షుడు దొడ్డిపట్ల సోమన్నదొర తదితరులు పాల్గొన్నారు.

రౌతులపూడి: యోగాతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని ఎంపీపీ గంటిమళ్ల రాజ్యలక్ష్మి, ఎంపీడీవో శివరామకృష్ణయ్య అన్నారు. బుధవారం గ్రామంలో ర్యాలీ నిర్వహించి యోగాపై ప్రజలకు అవగాహన కల్పించారు. దుర్గాదేవి ఆలయం వద్ద మనవహారం నిర్వహించారు. యువనేత ఇటంశెట్టి అశోక్, పైల వేణుగోపాల్ పాల్గొన్నారు.

మహానాడులో సీఎం చంద్రబాబును సత్కరించిన ఎమ్మెల్యే నెహ్రూ

జగ్గంపేట, మే 28 (ఆంధ్రజ్యోతి): కడపలో జరుగుతున్న టీడీపీ మహానాడులో రెండోరోజు ముఖ్యమంత్రి చంద్రబాబును జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు జ్యోతుల నెహ్రూ, కాకినాడ ఇల్లా జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ఘనంగా సత్కరించారు. తిరుపతి దేవస్థానం నుంచి ప్రత్యేకంగా తీసుకువచ్చిన కల్యాణం పెద్ద లడ్డులను సభావేదికపై ఉన్న నాయకులకు అందజేశారు.

మహానాడులో శంఖవరం నేతలు

శంఖవరం, మే 28 (ఆంధ్రజ్యోతి): కడపలో జరుగుతున్న టీడీపీ మహానాడులో శంఖవరం నేతలు పాల్గొన్నారు. ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తరలివెళ్లిన వారిలో టీడీపీ సీనియర్ నేత పర్వత సురేష్, బద్ది రామారావు, కీర్తి వెంకటసుభాష్, పోలం చిన్నా, కర్రి శివగణేష్, ఈగల దేవళ్ళు, సర్లం గోవిందు, బచ్చల గంగ, రాజాల చిట్టిబాబు, బొమ్మిడి సత్తిబాబు, బండారు సురేష్ పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి సాయం

శంఖవరం, మే 28 (ఆంధ్రజ్యోతి): శంఖవరంలో నివాసం ఉంటున్న పులి చిన్నబ్బాయి మరణించ డంతో అతడి స్నేహితులు ఆర్థిక సాయం చేశారు. అనపర్తి మండలం లక్ష్మీనరసాపురంలో 1996 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదువుకున్న తోటి మిత్రులందరూ కలిసి రూ.85వేల ఆర్థిక సాయం సమకూర్చి చిన్నబ్బాయి కుటుంబానికి బుధవారం అందజేశారు. మిత్రులు శశికుమార్, గుణవంతుడు, కాంతరాజు, శ్రీనివాస్, రవికుమార్, ప్రదీప్, సోమేష్, సత్యప్రసాద్, చందు, చైతన్య, లోవరాజులు పాల్గొన్నారు.

కానరాని సిగ్నల్ బోర్డులు

• పట్టించుకోని అధికారులు

గండేపల్లి, మే 28 (ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారి డివైడర్ల వద్ద ట్రాఫిక్ సిగ్నల్ బోర్డులు లేకపోవడంతో ప్రమాదాలు ఎక్కువగా జరుగు తున్నాయని పలువురు గ్రామస్తులు అంటున్నారు. గండేపల్లి మండలంలో మురారి నుంచి నీలాద్రిరావుపేట వరకు సుమారు 19 కిలోమీటర్లు జాతీయరహదారి కలిగి ఉంది. ఈ జాతీయ రహదారిని ఆనుకుని మురారి, గండేపల్లి, మల్లేపల్లి, బొర్రంపాలెం, తాళ్ళూరు, జడ్.రాగంపేట గ్రామాలు ఉన్నాయి. అయితే జాతీయ రహదారి కావడంతో వాహనాల వేగానికి అడ్డూ అదుపు ఉండదు. దీంతో కొన్ని డివైడర్ల వద్ద ట్రాఫిక్ సిగ్నల్ బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో ఆ ప్రాంతంలో డివైడర్ ఉన్నట్లు గుర్తించక వాహనదారులు వేగంగ వెళ్లడంతో అధిక ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు చెప్తున్నారు. రాత్రిళ్ల లైట్లు కూడా చాలా చోట్ల వెలగడంలేదని, హైవే అధికారులు పట్టించుకోవడంలేదని వాపో తున్నారు. అధికారులు స్పందించి ప్రతీ డివైడర్ వద్ద ట్రాఫిక్ బోర్డులు ఏర్పాటు చేసి లైటింగ్ వ్యవస్థ సరిగ్గా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



గండేపల్లి, జడ్.రాగంపేట జాతీయరహదారి డివైడర్ వద్ద ట్రాఫిక్ సిగ్నల్ బోర్డులు లేని దృశ్యం



రాయపల్లిలో వికసించిన బ్రహ్మకమలం

వికసించిన బ్రహ్మకమలం

అడ్డతీగల, మే 28(ఆంధ్రజ్యోతి): రాయపల్లి గ్రామంలోని బత్తుల సత్యనారాయణ ఇంటిలో మంగళవారం అర్ధరాత్రి బ్రహ్మకమలం వికసించింది. ఈబ్రహ్మకమలం పలువుర్ని ఆకర్షిస్తోంది.

యోగాతో ఆరోగ్యం పదిలం



యోగాసనాలు వేస్తున్న దృశ్యం

ఎటపాక, మే 28(ఆంధ్రజ్యోతి): యోగా ప్రశాంత జీవితానికి బాట వేస్తుందని ఎంపీడీవో ఈ.ప్రేమ్‌సాగర్ అన్నారు. యోగాంధ్రలో భాగంగా ఎటపాక వైటీసీలో యోగా కార్యక్రమం నిర్వహించారు. పలు యోగాసనాలు వేశారు. యోగాతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో గంగరాజు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

డోన్నలంకలో యోగా

దేవీపట్నం, మే 28(ఆంధ్రజ్యోతి): యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని పాముగండి పంచాయితీ డోన్నలంక గ్రామంలో సర్పంచ్ కోట్ల శివరెడ్డి ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలతో యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతీ రోజు యోగా చేస్తే మానసిక స్థితి, ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.



దేవీపట్నంలో ఉపాధి హామీ శ్రామికులతో యోగ చేయిస్తున్న సర్పంచ్ శివారెడ్డి



మహానాడులో జగదీష్ జన్మదిన వేడుకల్లో కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యేలు జ్యోతుల, సత్యప్రభ

సీబీఎన్ ఆర్మీ కోఆర్డినేటర్ జగదీష్ జన్మదినం

ప్రత్తిపాడు, మే 28 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ సీబీఎన్ ఆర్మీ కో ఆర్డినేటర్ యాళ్ల జగదీష్ జన్మదిన వేడుకలు బుధవారం నిర్వహించారు. కడపలోని టీడీపీ మహానాడు, ప్రత్తిపాడు క్యాంప్ శిబిరం వద్ద ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా కేక్ కట్ చేసి జగదీష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే స్వీట్లు నాయకులు, కార్యకర్తలకు పంపిణీ చేశారు. టీడీపీ నాయకులు కొమ్ముల కన్నబాబు, పర్వత సురేష్, అమరాది వెంకట్రావు, బద్ది రామారావు, గొల్లపల్లి బుజ్జి పాల్గొన్నారు.

పవన్‌కు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ



డాక్టర్ పవన్ జొన్నలగడ్డ

గండేపల్లి, మే 28(ఆంధ్రజ్యోతి): సూరంపాలెంలో ని ఆదిత్య యూనివర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా సేవలందిస్తున్న జొన్నలగడ్డ పవన్ రవీంద్రనాద్ ఠాగూర్ విశ్వవిద్యాలయం మధ్యప్రదేశ్ నుంచి డాక్టరేట్ పొందినట్టు ఆదిత్య యూనివర్సిటీ ప్రో చాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి సతీష్‌రెడ్డి తెలపారు. రవీంద్రనాద్ ఠాగూర్ విశ్వవిద్యాలయం, భోపాల్ మధ్యప్రదేశ్‌లో ఈఈఈ విభాగానికి చెందిన విభాగాధిపతి డాక్టర్ ప్రతీక్ నిగమ్ నేతృత్వంలో కోగ్నైడ్ సంబల్పూర్ యూనివర్సిటీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఒడిశాకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శుభ్రాంసు పఢీ పర్యవేక్షణలో ఇన్వెస్టిగేషన్ ఆఫ్ పవర్ కన్వెర్టర్ టోపాలజి అండ్ కంట్రోల్ యాస్పెక్ట్స్ ఆఫ్ పోటో వోల్టాయిక్ మైగ్రోగ్రిడ్ అనే అంశంపై సమర్పించిన థీసిస్‌కు గాను ఈ డాక్టరేట్ పొందారని పేర్కొన్నారు. ఆయన్ని యూనివర్సిటీ చాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, వైస్ ఛాన్సలర్ ప్రో ఎం.బి.శ్రీనివాస్ అభినందించారు.

విధుల నిర్వహణపట్ల అలసత్వం వహిస్తే కఠినచర్యలు

• ఎంపీడీవో రాజేశ్వర్రావు

తొండంగి, మే 28 (ఆంధ్రజ్యోతి): విధుల నిర్వహణ పట్ల అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎంపీడీవో రాజేశ్వర్రావు హెచ్చరించారు. బుధవారం ఆయన వివిధ పథకాల నిర్వహణ అమలుపై టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. కోదాడ 1, కోదాడ 2 సచివాలయాల పరిధిలో అన్ని పథకాల అమలులో అలసత్వం ఉండడంపై సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. యోగాంధ్ర రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఓటీపీతో సంబంధం లేనందున త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. తమకు కేటాయించిన లక్ష్యాలను చేరుకోవాలని లేకపోతే చర్యలకు కలెక్టర్‌కు సిఫార్సు చేయాల్సి ఉంటుందన్నారు. మండలంలో అన్ని పంచాయితీల కంటే కోదాడ పంచాయితీ సిబ్బంది పథకాల అమలులో వెనుకబడి ఉన్నారని, ఎప్పటికప్పుడు ప్రభుత్వం కేటాయించిన పనిని పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.

విధుల్లోకి తీసుకోవాల్సిందే

శంఖవరం, మే 28(ఆంధ్రజ్యోతి): అక్రమంగా తొలగించిన రౌతులపూడి మండలం రామకృష్ణాపురం అంగన్‌వాడీ కార్యకర్త పద్మను విధుల్లోకి తీసుకోవాల్సిందేనని యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ముందు రెండోరోజు నిరాహార దీక్ష చేపట్టారు. యూనియన్ అధ్యక్షురాలు బి.రత్నకుమారి, ప్రధాన కార్యదర్శి గెడ్డం బుల్లెమ్మ, సత్యవేణి, సీత, అప్పలరాజు, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దత్తపాదుకా ప్రతిష్ఠాపన

అన్నవరం, మే 28 (ఆంధ్రజ్యోతి): గ్రామంలో గురుదత్తాత్రేయ స్వామి ఆలయంలో బుధవారం సాలగ్రామ శిల దత్త పాదుకా ప్రతిష్ఠాపన ఘనంగా నిర్వహించారు. శ్రీసత్యదత్త వైదికసమాఖ్య ఆధ్వర్యంలో మహేంద్రవాడ జగదీష్ శర్మ చేతులమీదుగా పాదుకలకు జలాధివాసం, క్షీరాధివాసం, దాన్యాధివాసం, పుష్పాదివాసం, శయ్యాదివాసం, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 8.25కి వేద మంత్రాల నడుమ పాదుకలకు కళాన్యాసం గావించారు. అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

రాయవరంలో తాగునీటి పైపులైన్ నిర్మాణ పనులు ప్రారంభం

ప్రత్తిపాడు, మే 28(ఆంధ్రజ్యోతి): టి.రాయవరంలో తాగునీటి పైపులైన్‌విస్తరణ పనులను సర్పంచ్ తటవర్తి సుబ్బారావు ప్రారంభించారు. గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా కృషిమేరకు రూ.49లక్షలు మంజూరు కాగావీటితో ట్యాంక్ నిర్మాణం పూర్తి చేశామని, ప్రస్తుతం పైపులైన్ విస్తరణ పనులు చేపట్టినట్టు సర్పంచ్ తెలిపారు.

నాల్గవ తరగతి ఉద్యోగులకు 30న బదిలీ కౌన్సిలింగ్

రంపచోడవరం, మే 28(ఆంధ్రజ్యోతి): గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తోన్న నాన్ టీచింగ్, నాల్గవ తరగతి ఉద్యోగులకు శుక్రవారం ఐటీడీఏ కార్యాలయంలో బదిలీల కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్టు గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎం.రుక్మాంగాదయ్య తెలిపారు. 2025 మే 31వ తేదీ నాటికి ఐదేళ్ల సర్వీసు పూర్తి చేసుకుని దరఖాస్తు అందజేసిన వారు కూడా బదిలీ కౌన్సిలింగ్‌కు హాజరుకావచ్చునని తెలిపారు.

గంజాయి కేసులో నిందితుడి అరెస్టు

మోతుగూడెం, మే 28(ఆంధ్రజ్యోతి): విజయవాడ కృష్ణలంకకు చెందిన టి.ప్రసాద్ వాహనాన్ని మోతుగూడెంలో పోలీసులు తనిఖీ చేశారు. ఆయన కారు దిగి పారిపోవడానికి ప్రయత్నించాడు. అతడిని పట్టుకుని సోదాలు చేయగా కారులో 600గ్రాముల లిక్విడ్ గజాయి లభించింది. అతడిపై కేసు నమోదు చేసినట్టు మోతుగూడెం ఎస్ఐ సాదిక్ తెలిపారు.